

మోకాళ్లపై నిలబడి 2 వ ఏఎన్ఎంల నిరసన

మహబూబ్ నగర్ : ఆరోగ్య శాఖలో 16 సంవత్సరాలుగా పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంల సమస్యలను పరిష్కరించే వరకు సమ్మెను కొనసాగిస్తామని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రామ్మోహన్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలో టీటీ కళ్యాణ మండపం ముందు ధర్నా చౌక్ దగ్గర 2వ ఏఎన్ఎంలు టెంట్ లో మోకాళ్ళ పైన కూర్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెకండ్ ఏఎన్ఎంల రెగ్యులర్ చేయాలని, నోటిఫికేషన్ రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 5500 మందిని రెగ్యులర్ చేయాలని కేసీఆర్‌కి మహిళా సోదరీమణులు కోరుతున్న, ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. 2014లో కేసీఆర్ సెకండ్ ఏఎన్ఎం లను కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చెప్పి ఇప్పుడు మాట నిలబెట్టుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జయమ్మ మంజుల,జిల్లా ఉపాధ్యక్షులు గిరిజ ,అలివేలు, రాణి, అంజమ్మ జిల్లా సహాయ కార్యదర్శులు రేణుక అనురాధ ఎల్లమ్మ పద్మజ జిల్లా కోశాధికారి భాగ్యలక్ష్మి, జిల్లా నాయకురాలు అన్నపూర్ణ ,కవిత, భాగ్య, గౌసియా బేగం ,వెంకట నరసమ్మ ,రాములమ్మ,చెన్నమ్మ పాల్గొన్నారు.

నేడు ,రేపు

బాలానగర్‌లో బోనాలు

నవతెలంగాణ- బాలానగర్
బాలానగర్ మండలంలో బుధవారం, గురువారం బోనాల పండుగ నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి తిరుపతి అన్నారు. గ్రామ పెద్దల సమక్షంలో తేదీలను ఖరారు చేసినట్లు తెలిపారు. . ప్రశాంతంగా బోనాల పండుగను జరుపుకోవాలని గ్రామస్తులను ప్రజలను కోరారు. యవాలమ్మా పోచమ్మ బోనాలురెండు రోజులపాటు నిర్వహించే బోనాల పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు..

మళ్లీ పాత ముఖాలే...?

- బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటన విడుదల
- అన్ని స్థానాల్లో పాత వారికే ఛాన్స్
- ఆశావహులకు ఆశాభంగం



ఉమ్మడి పాలమూరు జిల్లాలో అన్ని పార్టీల రాజకీయ నాయకుల అంచనాలను తలకిందులు చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాను సీఎం కేసీఆర్ ప్రకటించడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఉమ్మడి జిల్లాలో పలు నియోజకవర్గాల్లో అభ్యర్థుల మార్పులుంటాయని బీఆర్ఎస్‌లోనూ తీవ్రమైన చర్చకొనసాగింది. అందుకు భిన్నంగా నేటి సీఎం ప్రకటన వెలువడటంతో క్యాడర్ ఆశ్చర్యానికి గురవుతోంది. అందులోనూ రెండు నియోజక వర్గాల్లో అభ్యర్థుల మార్పు అనివార్యమని భావించిన క్యాడర్‌కు కొంత నిరాశే ఎదురైంది. ఉమ్మడి జిల్లాలో ఇద్దరు మంత్రులు, ముగ్గురు ఎమ్మెల్సీలున్నప్పటికీ పార్టీ క్యాడర్ కొంత నిరాశకు లోనైన పరిస్థితులు ఉన్నాయన్నది నగ్నసత్యం.

నవ తెలంగాణ మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి
మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో మంత్రిగా కొనసాగుతున్న శ్రీనివాస్‌గౌడ్‌పై అనేక ఆరోపణలు వెల్లువెత్తాయి. తుపాకీ పేల్చిన ఘటన మొదలుకొని అఫిడవిట్‌లో మార్పులు చేశారన్న ఆరోపణలతో ఓదశలో మంత్రిని రాజకీయ పరిస్థితులు ఉక్కిరిబిక్కిరి చేశాయి. ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు కూడా వీలుండదన్న ఆరోపణలతో ఆయనకు టికెట్టు రాదన్న చర్చ జోరుగా సాగింది. వీటితో పాటు భూ కబ్జాలు, కుటుంబ సభ్యుల రాజకీయం, కంపెనీలతో కమీషన్లు వంటి అనేక ఆరోపణలు వెల్లువెత్తాయి. ప్రభుత్వం అమలు చేస్తున్న డబల్‌బెడ్‌రూంల కేటాయింపుల్లో అక్రమాలు, దళితబంధు తదితర పథకాల అమలులో తీవ్రమైన అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నారు. దీంతో టికెట్టుపై ఆశలు వదులుకోవాల్సిందేనంటూ స్థానిక క్యాడర్ కూడా కొంత చర్చించుకోవడం గమనార్హం.

వనపర్తి నియోజకవర్గంలోనూ ఏక్ నిరంజన్ అంటూ ప్రతి పని, పథకంలోనూ మంత్రి వ్యక్తిగతంగా ఎవ్వరినీ నమ్మె పరిస్థితులు లేవనే చర్చ కొనసాగింది. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలో రెండో శ్రేణి క్యాడర్ లేకపోవడం కలిసొచ్చే అంశమైనప్పటికీ కొంత మంది సర్పంచులు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, జడ్పీటీసీల్లో అసంతృప్తి పెరిగింది. దీంతో పార్టీలో కొంత చీలిక వచ్చింది. అయినా అందరి అంచనాలను తలకిందులను చేస్తూ నిరంజన్‌రెడ్డి పేరును మొదటి జాబితాలోనే ప్రకటించడంతో వివాదాలకు తెరదించినట్లయ్యింది.

కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పట్ల బీఆర్ఎస్ క్యాడర్ పూర్తిగా అసహనంతో ఉంది. సమీప కార్యకర్తలను సైతం చేరదీయరనే అపవాదు ఆయనకుంది. ఈ పరిస్థితుల నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, సీనియర్ నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీ వైస్ ఛైర్‌పర్సన్ బాలాజీసింగ్ ఠాకూర్‌లు ఎమ్మెల్యేకూ ప్రతికూలంగా మారాల్సి వచ్చింది. ఇన్ని అననుకూల పరిస్థితుల్లోనూ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు బీసీల సంఖ్యాబలాన్ని చూపడానికే సీఎం కేసీఆర్ టికెట్టు ఇస్తున్నట్లు కనిపిస్తోందని చర్చ కొనసాగుతోంది.

కొల్లాపూర్ నియోజకవర్గ రాజకీయాలు రాష్ట్రమంతటా చర్చనీయాంశమైన సంగతి అందరికీ తెలిసిందే. రెండు వర్గాలుగా బీఆర్ఎస్ చీలిపోయి పోటాపోటీగా రాజకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. కానీ స్థానికంగా ఎమ్మెల్యే పార్టీ క్యాడర్‌కు, నాయకులకు కనీస విలువ ఇవ్వకుండా ఏ కార్యక్రమంలోనూ స్థానికులను కలుపుకుపోలేదని ఆరోపణలు కోకొల్లలుగా ఉన్నాయి. ఇంతలోనే రూ.100 కోట్ల ఫామ్ హౌజ్ కేసు తెరమీదకు రావడంతో అంతా అయిపోయిందని పార్టీ క్యాడర్ భావించింది. కానీ అందుకు భిన్నంగా అధిష్టానం మొన్నటి వరకూ బీఆర్ఎస్‌లో కొనసాగిన జూపల్లిని సస్పెండ్ చేయడంతో ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్‌రెడ్డికి లైన్ క్లియర్ అయ్యిందన్న చర్చ కొంత నడిచింది. ఇదిలావుంటే ఎమ్మెల్యేపై వ్యతిరేకతను దృష్టిలో పెట్టుకొని నియోజకవర్గానికే చెందిన సీనియర్ నేత మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి బరిలో ఉన్నట్లు వార్తలు రావడంతో కొంత సందిగ్ధత ఏర్పడింది. సీఎం ప్రకటనలో ఎమ్మెల్యే పేరుండటంతో క్యాడర్ సంబురాల్లో మునిగితేలుతోంది.

ఇక కొడంగల్ నుంచి పట్నం నరేందర్‌రెడ్డి, నారాయణపేట నుంచి రాజేందర్‌రెడ్డి, జడ్చర్ల నుంచి లక్ష్మారెడ్డి, దేవరకద్ర నుంచి ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, మక్తల్ నుంచి చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, గద్వాల నుంచి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, అలంపూర్ నుంచి అబ్రహం, నాగర్‌కర్నూల్ నుంచి మర్రి జనార్ధన్‌రెడ్డి, అచ్చంపేట నుంచి గువ్వల బాలరాజు, షాద్‌నగర్ అంజయ్య యాదవ్‌లు ప్రస్తుతం ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్నారు. వీరందరికీ మూడోమారు ఎమ్మెల్యే టికెట్టును కేటాయించి పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకురావాలన్న సందేశాన్ని ఇచ్చినట్లైంది.

'స్కూలు స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలి '



నవతెలంగాణ- మహబూబ్ నగర్
స్కూల్ స్వీపర్లు తమ సమస్యలు పరిష్కరించాలని మంగళవారం జడ్పీసీఈఓకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చిన్న రాయుడు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా స్కూల్స్ పరిష్కరించాలని 58 రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం చలనం లేకుండా ఉందని ఆయన విమర్శించారు. తిండి తిప్పలు లేకుండా రాష్ట్రవ్యాప్తంగా స్కూల్ సీపర్లు సమ్మె చేస్తున్నట్లు ఆయన తెలిపారు. స్కూలు స్లీపర్లు గొంతమ్మ కోరికలు కోరడం లేదని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. 60 సంవత్సరాల నిండిన స్కూల్ సిపార్లకి బెనిఫిట్స్ ఇవ్వాలని, చనిపోయిన వారి కుటుంబంలో వారి వారసులకు ఎలాంటి షరతులు లేకుండా ఉద్యోగం ఇవ్వాలన్నారు. ప్రభుత్వం చొరవ తీసుకొని వెంటనే సమస్యను పరిష్కరించాలని లేనిపక్షంలో సెప్టెంబర్ మొదటి వారంలో చలో కమిషనర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. జడ్పీ సీఈఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సమస్యల పట్ల సానుకూలంగా ఉందని, ముఖ్యమంత్రి వెంటనే సమస్య పరిష్కారం చేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు పి విజయకుమార్, బాలరాజు, నాగరాజు, నాగరాజు, ఇస్తారయ్య, రాములు, రాములమ్మ భీమమ్మ వెంకటమ్మ రత్నమ్మ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళల పట్ల గౌరవం లేని ముఖ్యమంత్రి

- కవిత తెలంగాణ మహిళలకు క్షమాపణ చెప్పాలి
- కాంగ్రెస్ మహిళా విభాగం మాజీ అధ్యక్షురాలు బేకరి అనిత

నవతెలంగాణ-మహబూబ్ నగర్



తెలంగాణ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు సోమవారం ప్రకటించిన అసెంబ్లీ అభ్యర్థుల ప్రకటన చూస్తే మహిళల పట్ల ఏమాత్రం గౌరవం లేదని కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం మాజీ అధ్యక్షురాలు బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం తన స్వగృహం లో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ పోరాటంలో మహిళలు బొడ్డెమ్మలు, వంటావార్పు, ఆటపాటలు, బోనాలు, తెలంగాణ సాంప్రదాయాలను పాటిస్తూ ఉద్యమానికి ఎంతో ఊపు నిచ్చిన విషయం ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. గడచిన 9 సంవత్సరాల కెసిఆర్ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర మంత్రివర్గంలో కానీ పరిపాలన విభాగంలో కానీ మహిళలకు సముచిత స్థానం ఇవ్వలేదని ఆమె ఆరోపించారు. కవిత ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర 33 శాతం రిజర్వేషన్ల కోసం ధర్నా చేసి ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉందో తెలంగాణ మహిళలకు చెప్పాలని ఆమె డిమాండ్ చేసింది. తన తండ్రిని ఒప్పించి 33% రిజర్వేషన్ ద్వారా మహిళలకు సీట్లు కేటాయించాలని అప్పుడే మహిళలు ఆమెను గౌరవిస్తారని తెలిపింది. ఎస్టీ సామాజిక వర్గంలో ఉన్న రేఖా నాయకులకు కూడా ఈసారి టికెట్ ఇవ్వకుండా అన్యాయం చేశారని ఆమె ఆరోపించింది. తెలంగాణ ఇచ్చింది కూడా ఒక మహిళా నాయకురాలని కెసిఆర్ గుర్తు పెట్టుకోవాలని ఆమె తెలిపింది. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ తెలంగాణ లో మహిళలకు ఎక్కువ స్థానాలు ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ తరపున నేను దరఖాస్తు చేసుకున్నానని సీటు వస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

ఆత్మీయ సమ్మేళనం విజయవంతం

- జూపల్లి తీరు మారకపోతే తదుపరి కార్యాచరణ ప్రకటిస్తాం
- కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగినేని అభిలాష్ రావు

నవ తెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



చిన్నంబావి మండల కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి నాయకుల ఆత్మీయ సమావేశం విజయవంతమైందని కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగినేని అభిలాష్‌రావు అన్నారు. గడిచిన రెండు నెలలుగా కొల్లాపూర్ నియోజకవర్గంలో జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ లో చేరిన నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి, తాలూకా స్థాయి వరకు పార్టీ స్థితిగతుల గురించి కార్యకర్తలు అనేక విషయాలను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగినేని అభిలాష్ రావుకి తెలిపారన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ జూపల్లి కృష్ణరావు పార్టీలో చేరిన నాటి నుంచి కార్యకర్తలను,పార్టీ జెండాను మోసిన మమల్ని పట్టించుకోవడం లేదని కార్యకర్తలు అన్నారు. జూపల్లి ఒట్టేదు పోకడలతో చాలా విధాలుగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. , జూపల్లి గారి వ్యవహార శైలి మారకపోతే కొల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓటమి తప్పదని హెచ్చరించారు. అందరి వాదనలు విన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రంగినేని అభిలాష్ రావు మాట్లాడుతూ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న అన్ని పరిణామాలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్తనని , కార్యకర్తలకు మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కంటే శివన్న , జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి,టీపీసీసీ సోషల్ మీడియా సెక్రటరి పరమేష్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిరయ్య యాదవ్ ,మధుగం నరసింహ యాదవ్,తగిలి కృష్ణయ్య, తాలూకా స్థాయి నాయకులు, మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్ఎంలు నల్ల బ్యాడ్జీలతో నిరసన



నవ తెలంగాణ- మహబూబ్ నగర్
ఆరోగ్యశాఖలో కాంటాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఏఎన్ఎం క్రమబద్ధీకరణ చేయాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలో సీఐటీయూ జిల్లా కార్యాలయం వద్ద 2వ ఏఎన్ఎంలు నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయవర్ధన్ రాజు మాట్లాడుతూ గత 8 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా రెండవ పర్మినెంట్ చేయాలన్నారు. సమ్మె చేస్తుంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం చాలా సిగ్గుచేటన్నారు. ఎక్కడైనా ప్రభుత్వం కార్మికులను చర్చలకు పిలిచి ఆ శాఖకు సంబంధించిన మంత్రులను పంపించి చర్చలు నిర్వహిస్తాది. కానీ రెండవ ఏఎన్ఎంల పట్ల చర్చలకు కూడా ప్రభుత్వ అధికారులతో జరిపించడం విడ్డూరమన్నారు. తక్షణమే సెకండ్ ఏఎన్ఎం లోని పర్మినెంట్ చేయాలన్నారు. కరోనాకాలంలో కూడా కుటుంబాలను పక్కనపెట్టి ఏఎన్ఎం లో ప్రాణాలను లెక్కచేయకుండా సేవలందించారు. ఇదేనా ప్రభుత్వం వేరికిచ్చే గౌరవమా అన్ని ప్రశ్నించారు. తక్షణమే ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేయాలన్నారు.లేనియెడల చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ , టౌన్ కార్యదర్శి బి చంద్రకాంత్, సీఐటీయూ నాయకులు జి రాజ్ కుమార్, ఏఎన్ఎంల జిల్లా కార్యదర్శి నేహా, శ్రీలత, బుజ్జి, స్వప్న, సునీత, వాసవి తదితరులు పాల్గొన్నారు.

తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారం పట్ల హర్షం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన వారికి కీర్తి పురస్కారాలను ప్రకటించడం పట్ల పాలమూరు సాహితీ అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ప్రభుత్వం ప్రకటించిన పురస్కారాలలో ప్రాచీన సాహిత్యంలో చేసిన కృషికి గాను 2021 సంవత్సరానికి ప్రముఖ కవి, రచయిత డాక్టర్ వెల్దండ వేంకటేశ్వర రావుకు కీర్తి పురస్కారం లభించిందని తెలిపారు. తెలుగు విశ్వవిద్యాలయంలో త్వరలో జరుగనున్న ప్రత్యేక కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య తంగెడ కిషన్ రావు చేతులమీదుగా ఈ పురస్కారాన్ని అందుకోనున్నట్లు ఆయన తెలిపారు.

కళాశాల భవనం పరిశీలన

నవతెలంగాణ- మహమ్మదాబాద్
మండల కేంద్రంలోని నియర్ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి సహకారంతో కళాశాల మంజూరు కావడంతో మంగళవారం జిల్లా ఇంటర్ విద్యాధికారి వెంకటేశ్వర్లు మహమ్మదాబాద్ ప్రభుత్వ పాఠశాలలో కళాశాల తాత్కాలిక నిర్వహణ కోసం భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది నుంచి ఇంటర్ తరగతిలో ప్రారంభించామని తాత్కాలిక అధ్యాపకులను నియమించి విద్యార్థులకు బోధన జరిపించామన్నారు. ఇంటర్లో ఎంపీసీ,బైపిసి,సిఇసి, హెచ్ఈసి కోర్సులతో ప్రారంభించామని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాల సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల నాయకులు, యువకులు కళాశాలలో విద్యార్థులను చేర్పించేందుకు కృషి చేయాలన్నారు. జూనియర్ కళాశాల మంజూరుకి పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఎంతో కృషి చేశారని మండల ప్రజలు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మహమ్మదాబాద్ మండల కేంద్రానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల రావడంతో మహమ్మదాబాద్ మండలం పరుగులు పెడుతున్నట్లు పలువురు విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. కార్యక్రమంలో బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్ రెడ్డి, పీఆర్‌టీయూ మండల అధ్యక్షులు విజయానంద రెడ్డి, మాజీ సర్పంచులు రాజేశ్వర్, రామ్ లాల్, మండల వ్యవసాయ అధికారి కృపాకర్ రెడ్డి గ్రామస్తులు రామ్ రెడ్డి, పాల్గొన్నారు.



మట్టి గణపతులను పూజించండి

- రసాయనాల ప్రతిమల వల్ల కాలుష్యం
- పాలమూరు మట్టి గణపతులు స్టాల్ ప్రారంభోత్సవం
- మంత్రి శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ -మహబూబ్ నగర్
కాలుష్య రహిత వేడుకల కోసం మట్టి గణపతి ప్రతిమలనే పూజించాలని రాష్ట్ర, ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు,యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డా. వి శ్రీనివాస్ గౌడ్ కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని శివశక్తి నగర్ శివాలయం సమీపంలో ఏర్పాటు చేసిన పాలమూరు మట్టి వినాయకులు స్టాల్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రంగులు, రసాయనాలతో తయారు చేసిన వినాయక ప్రతిమలను నీటిలో నిమజ్జనం చేయడంతో జల కాలుష్యం ఏర్పడుతుందని, దీంతో పర్యావరణ పరిరక్షణకు ముప్పు వాటిల్లుతుందన్నారు. రకరకాల రసాయనాలతో కూడిన రంగులు, ఇనుము, నీటిలో కరగని పదార్థాలతో తయారు చేసిన వినాయక ప్రతిమలతో నీరు కలుషితమవుతుందన్నారు. చెరువు మట్టి, బంక మట్టితో తయారు చేసిన వినాయకులతో నీరు శుద్ధి కావడంతో పాటు నీటిలోని చేపలు, ఇతర ప్రాణులకు ఎలాంటి హాని ఉండదన్నారు. స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు ప్రతి సంవత్సరం ఉచితంగా మట్టి వినాయకులను పంపిణీ చేయడంతో పాటు మట్టి వినాయకుల వల్ల కలిగే లాభాలను ప్రజలకు వివరించాలని సూచించారు. పాలమూరు మట్టి వినాయకులు పేరిట ఏటా మట్టి గణపతులను తయారు చేస్తున్న శ్రీకాంత్ చారిని ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. స్థానిక కౌన్సిలర్ తిరుపతమ్మ, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు నవకాంత్ తదితులున్నారు..



చెత్త వేయి.. డబ్బులు ఇవ్వు ?

- చెత్త సేకరణ ప్రభుత్వ బాధ్యత కాదంట?
- నెల రోజులు పని పస్తుల్లో ఆటోవాలా
- చెత్త సేకరణలో 66 ఆటోలు, 19 ట్రాక్టర్స్



పట్టణం నివాసం అంటే ఆస్తి పన్ను, అద్దె పన్ను, నల్ల పన్ను, నీటి పన్ను చెత్త పన్ను ఇలా కొత్త కొత్తగా పరిశుభ్రత ముగ్గులోకి దించి చాప కింద నీరులాగా అమలు చేయడం పాలకుల ఎత్తుగడ. చెత్తమ్మ చెత్త మీ ఇంట్లో పొడి చెత్త తడి చెత్త వేరు చేయండి మీ ఇంటి ముందరికి వచ్చే ఆటోలకు అందించండి అంటూ తెల్లవారుజామున మనుషులు నిద్ర లేచి అంత శబ్దాలతో బస్తీ బస్తీలలో ఆటోలో తిరుగు తుంటాయి. నెల మొత్తం చెత్త సేకరిస్తాం డబ్బులు ఎంత అనేది సమస్య కాదు. పారిశుధ్య నిర్వహణ, మౌలిక సదుపాయాల కల్పన స్థానిక సంస్థల, ప్రభుత్వాల బాధ్యత కాదు అంటూ ప్రజల నుండి చెత్త పన్ను కూడా వసూలు చేస్తున్నారు.

నవ తెలంగాణ మహబూబ్ నగర్
మహబూబ్ నగర్ పట్టణంలో పట్టణంలోనూ ఇంటి యజమానులే కాకుండా అద్దెదారుల నుండి కూడా నెలకు రూ. 50 నుండి 100 వరకు చెత్త సేకరించిన ఆటోవాలా వసూలు చేస్తున్నారు. చెత్త సేకరణ ప్రభుత్వ బాధ్యత కాదు ప్రజల భాగస్వామ్యంతో సేకరించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ పట్టణం మొత్తం 41 వార్డులు ఉన్నా యి. ఎక్కువ శాతం స్లంబ్ ఏరియల్ గాని ఉన్నాయి. పేదలు నివాసముండే ప్రాంతాలకు కూడా ఎక్కువగానే ఉంది.. మున్సిపల్ కౌన్సిళ్లు, అధికారులు అమలు చేస్తున్నారు. దీని వలన పట్టణ ప్రజలపై ఆర్థిక భారం పడుతుంది అని పట్టణవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పారిశుధ్య నిర్వహణ ఖర్చు మొత్తం అంటే సిబ్బంది వేతనాలు, వాహనాల ఆయిల్, రిపేర్లు ఇలా మొత్తం ఖర్చులు ప్రజలే భరించాలి.

వాహనాలను మేమే ఇస్తాం. నిర్వహణా ఖర్చులు మీరు భరించండి..

పట్టణాలలో చెత్త సేకరించడానికి వాహనాలను నియమిస్తాం నిర్వహణ ఖర్చులు మాత్రమే మీరు భరించండి అంటూ రాష్ట్ర ప్రభుత్వం తియ్యటి కబుర్లు చెబుతూ ప్రజల నెత్తిన భారాలు రుద్దింది. గత ఐదు సంవత్సరాల క్రితం చెత్త సేకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 66 ఆటోలను మహబూబ్ నగర్ మున్సిపాలిటీకి అందించింది. 10 శాతం ఆటో నడిపే వారి నుండి వసూలు చేసి మిగతా ఈఎంఐ ప్రతి నెల ప్రభుత్వం భరిస్తుంది చెప్పి ఆటోలు అందించింది. ప్రతి ఆటో నడిపే వారికి దాదాపు ఒక కాలనీలో 400 ఇండ్ల నుంచి 600 ఇండ్లు వచ్చే విధంగా ప్రణాళికలు రూపొ ందించి కాలనీలలో చెత్త సేకరించే బాధ్యత ఆటో వారికి అప్పజెప్పింది. వీరంతా కూడా మురికి పని దుర్వాసనలో పనిచేసేవారు, తక్కువ సామాజిక వర్గానికి చెందినవారు కావడం మరో విశేషం. నెల అంత చెత్త సేకరించిన వారి ఆర్థిక అవసరాలు తీరేటట్లు కనిపించడం లేదని వారు వాపోతున్నారు. కొన్ని కాలనీలో చెత్తను ఆటోలో వేసిన నెల వచ్చేసరికి ప్రభుత్వం నిర్ణయించిన డబ్బులు కూడా ఇవ్వడం లేదని అధికారుల దృష్టికి ఆటో వారు తీసుకువెళ్లిన పట్టించుకునే దుస్థితి కనిపించడం లేదు. ఇది కాకుండా రోడ్డులకు ఇరువైపులా ఖాళీ ప్రదేశాల్లో పట్టణవాసులు వేసే చెత్త సేకరించేందుకు 19 ట్రాక్టర్లు ప్రతిరోజు సాయంకాలం వ్యాపారం జరిగే ఈ ఏరియాలలో చెత్తను సేకరించేందుకు మరో 3 ట్రాక్టర్లను ఏర్పాటు చేశారు. ఆ కార్మికులకు కూడా చాలీచాలని వేతనాలతోని బతుకు బండి నడిపిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు ఈ పట్టణంలో ఐదు టన్నుల చెత్తను సేకరిస్తు న్నట్టు అధికారులు చెబుతున్నారు. ఇంత పని చేస్తున్న ఆటో వారు కార్మికుల కుటుంబాలు మాత్రం ఆకలితో అల మటిస్తున్నాయి.

ప్రభుత్వం ఇటు కార్మికులను ఆర్డర్ ఇంటి యజమానులకు నష్టం చేసే విధా నాలను తీసుకువచ్చిందని పలువురు ఆరోపి స్తున్నారు. ఆటోలు ట్రాక్టర్లు సేకరిస్తున్న చెత్తను తడి చెత్త పొడి చెత్త వేరు చసి ఎరువులు తయారు చేసే బాధ్యత కూడా మహిళా సంఘాలకు అప్ప జెప్పినట్టు అధికారులు చెబుతున్నారు. ప్రతిరోజు 5 టన్నుల చెత్త వస్తుందని ఇది కూడా ఒక ఆదాయంగా ప్రభుత్వం భావిస్తున్నది. పారిశుధ్య నిర్వహణ, మౌలిక సదుపాయాల కల్పన స్థానిక సంస్థల, ప్రభుత్వాల బాధ్యత కాదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీవోలు కూడా జారీ చేసినట్లు తెలుస్తుంది. ఇంటిపన్ను లోనే పారిశుధ్యం, మంచి నీరు, డ్రైనేజీ, లైటింగ్ నిర్వహణకు పన్నులు కూడా కలిపి ఉంటాయని అధికారులు చెబుతున్నారు. ఇంటి పన్నులో ఒక సారి అన్నిటికీ వసూలు చేస్తూ మళ్ళీ విడివిడిగా ఒక్కొక్క సౌకర్యానికి పన్నులు వసూలు చేయడం రాజ్యాంగ విరుద్ధం అని ప్రజాసంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. మున్సిపాలిటీలు ప్రజలకు సేవలు అందించే సంస్థలుగా కాకుండా వ్యాపార సంస్థలుగా మారు తున్నాయని విమర్శలు గట్టిగా వినిపిస్తున్నాయి. పౌర సదుపాయాలను వ్యాపార సరుకులుగా మార్చి డబ్బు ఇస్తేనే పనులు జరుగు తాయని స్థితికి పాలన వ్యవస్థ సాగుతు ందని పలువురు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు.

వర్షం రాదు .పంటలు పండవు

- పశువులకు మేతగా మారిన మొక్కజొన్న
- మొక్కజొన్న పైర్లకు పశువులను మేపుతున్న రైతన్న



బాలానగర్ : ఈ ఖరీఫ్ సీజన్లో 2023 .24 సంవత్సరంలో వర్షాలు అధికంగా కురుస్తాయి. వర్ష ఆధారానికి పంటలను రైతులు ఎక్కువగా సాగు చేశారు. జులై చివరి వారంలో వర్షాలు పది రోజులపాటు మహబూ బ్‌నగర్ జిల్లాలో తుంకూరు వర్షాలు కురిశాయి. నేలపైన చుక్క నీరు పడకపోవడంతో రైతులు సాగుచేసిన మొక్కజొన్న, పత్తి, జొన్న కంది వ తదితర పంటలు పూర్తిగా ఎండి వారి పోవటంతో రైతులు గత్యంతరం లేక పశువులను మేపుతున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండల పరిధిలోని ఈదమ గడ్డ తండా లో రైతులు సాగుచేసిన మొక్కజొన్న పైర్లు ఇక వర్షం పడిన ఫలితం రాదని నెపముతో మలుపు కలపు ఒకేసారి రావడంతో కలుపు తీయని పరిస్థితిలో ఉన్నందునపశువులన్న మేస్తాయని పశువులను మేపుతున్నారు. ఇదేమిటి నవ తెలంగాణ ప్రశ్నించగా వర్షం పడిన ఒక్క గింజ కూడా చేతుకు రాదని గత్యంతరం లేక కనీసం పశువులన్న తింటాయని మేపుతున్నట్లు మేడిద నర్సింలు తెలిపారు. ఎంతో కష్టపడి సాగుచేసినప్పటికీ ఫలితం మాత్రం శూన్యం. వర్షం రాకపోవడంతో రైతులు సాగుచేసిన మొక్కజొన్న. జొన్నకంది .పత్తి తదితర పంటలు ఎండిపోతున్నారు.మండలంలో ఈ సంవత్సరం రైతులు అధికంగా సాగుచేసిన పంటలన్నీ ఎండిపోయినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి తెలిపారు. బోరుబావుల కింద మాత్రం వరిపైర్లు కళకళలాడుతున్నాయని మండల వ్యవసాయ శాఖ అధికారి తెలిపారు.



గృహలక్ష్మి దరఖాస్తులపై ఇంటింటి సర్వే

నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం పట్టణంతో పాటు దుప్పల్లి, కొత్తపల్లి,అజ్జకొలు,రామన్ పాడ్, తిర్మలాయపల్లె,దంతనూర్,బౌసింగ్ తాండా,నర్సింగపురం తదితర గ్రామాల్లో మంగళవారం నాడు అధికారులు గృహలక్ష్మి పథకం కోసం వచ్చిన దరఖాస్తుదారుల ఇండ్లను పరిశీలించి సర్వే నిర్వహించారు.అన్ని ధ్రువపత్రాల వివరాలను సంబంధిత యజమానులను అడిగి ఇండ్లను పరిశీలించారు.ఇదిలా అండగా అన్ని వివరాలు గ్రామ స్థాయిలో ఉన్న అధికారులు సక్రమంగా నిర్వర్తించాలని ఎంపిడిఓ నాగేందర్ వెల్లడించారు.కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శులు రంగస్వామి,రామ్ చరణ్,రవి, మహేందర్,విక్రంగౌడ్,రాజేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనపూర్ మండలంలో మంత్రి సుడిగాలి పర్యటన

నవతెలంగాణ -వనపర్తి

వనపర్తి జిల్లా ఘనపూర్ మండలంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మంగళవారం సుడిగాలి పర్యటన చేశారు. పలు గ్రామాల్లో ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో బిజీగా గడిపారు. గట్టుకాడిపల్లి లో నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ చేశారు. ఘనపూర్ లో అరిక భవనాన్ని ప్రారంభించారు. సోలిపూర్లో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించారు. అలాగే స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను, ఎల్ఓసి లను పంపిణీ చేశారు. అలాగే రుక్కనపల్లిలో క్రీడా ప్రాంగణాన్ని మంత్రి ప్రారంభించారు.

యూనియన్ బ్యాంక్ గేటు తాళం

• ఖాతాదారులు అవస్థలు



నవతెలంగాణ -రేవల్లి

రేవల్లి మండల కేంద్రంలో యూనియన్ బ్యాంకు దగ్గర రైతులు క్యూ లైన్ కట్టారు. కేసీఆర్ లక్ష రూపాయల రుణమాఫీ చేయడంతో, యూనియన్ బ్యాంక్ దగ్గర రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని . ఖాతాదారులు తెలిపారు. ఖాతాదారులు, రైతులు, వినియోగదారులు అందరూ ఒకేసారి రావడంతో బ్యాంకు సిబ్బంది తాళం వేశారు. దీంతో రైతులు ఖాతాదారులు అవస్థలు పడ్డారు. కొందరు ఖాతాదారులు డెబిట్ క్రెడిట్ చేయడానికి అమౌంట్ విత్ డ్రా చేసుకోవడానికి గంటలు తరబడి గేటు దగ్గర నిలబడి ఉండవలసి వస్తుంది. ఖాతాదారులకు ఇబ్బందులు కలగాకుండా చర్య తీసుకోవాలని ఖాతాదారులు ఆరోపిస్తున్నారు.

అభివృద్ధి సారధికి మూడోసారి అవకాశం

మదనాపురం : దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డికి మూడోసారి బిఆర్ఎస్ తరుపున ఎంఎల్ఏ పోటీకోసం టికెట్ రావడం హర్షణీయమని మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి అన్నారు.మదనాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం ప్రజాప్రతినిధులు, నాయకులు బాణసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సిఎం కేసీఆర్ నేతృత్వంలో దేవరకద్ర శాసనసభ్యులుగా రెండు పర్యాయాలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి కొనసాగి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారన్నారు. చారన్నారు..కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ వెంకట్ నారాయణ,జిల్లా రైతు బందు సభ్యులు రవీందర్ రెడ్డి,కోఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, నాయకులు జక్కుల అనురాధ నాగన్న యాదవ్,వాసిరెడ్డి,ఆవుల బాలకృష్ణ, మనోజ్ కుమార్,శ్రీనివాసులు,మ్యాతర్ల రాజు,వేణు, ఉదయ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి

నవతెలంగాణ- వీపనగండ్ల



పల్లె ప్రకృతి వనంలో నాటిన మొక్కలను సంరక్షించాలని ఎంపీడీవో కథలప్ప అన్నారు. మండల పరిధిలోని తూముకుంట గ్రామంలో బృహత్ పల్లె ప్రకృతి వనంలో నాటిన మొక్కలను ఉండిపోకుండా చూడాలని పేర్కొన్నారు. మొక్కల్లో కలుపు నివారణ చర్యలు చేపట్టాలని, ఖాళీ స్థలంలో కూడా ఇంకా 500 మొక్కలు నాటాలని, పంచాయతీ కార్యదర్శి వహీద్ కి సూచించారు. నాటిన మొక్కలకు ట్యాంకర్ ద్వారా నీటిని పోశారు.

ఓటర్ లిస్టులో సవరణలు చేసుకోవాలి



నవతెలంగాణ- వీపనగండ్ల

ఓటర్ లిస్టులో సవరణలు చేసుకోవాలని తహసీల్దార్ వరలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బిఎల్ఓ లకు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటర్ లిస్టులో డబల్ గా ఉన్న పేర్లను, చనిపోయిన వారి పేర్లు తొలగించాలని తెలిపారు. శని, ఆదివారాల్లో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు తెలిపారు. 1, 10, 2023 తేదీ వరకు తేదీ వరకు 18 సంవత్సరాలు నిండిన అర్హులైన వారందరూ ఓటర్ నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీకాంత్, ఆర్ ఐ, కురుమూర్తి, బి ఎల్ వోలు తదితరులు పాల్గొన్నారు

పెద్దమందడి : మండలలోని ఓటర్ కార్డు లబ్ధిదారులు మార్పులు, చేర్పులకు,18 సం"నిండిన యువతీ,యువకులు ఓటు హక్కు నమోదు చేసుకొనుటకు ఇది చివరి అవకాశం అని ఆ తహసీల్దార్ కిషన్ అన్నారు.మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం గ్రామస్థాయి బిఎల్ఓల సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఓటర్ లబ్ధిదారులు తమ పేర్లను,చిరునామాలు వయస్సు వంటివి మార్పులు, చేర్పులు సరి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ తిరుపతయ్య, సీనియర్ అసిస్టెంట్, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ





నవతెలంగాణ -పెద్దమందడి

పెద్దమందడి మండల పరిధిలోని పలు గ్రామాలల్లో మంగళవారం ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, యువకులు, మహిళలు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మదనాపురం:మండల కేంద్రంతో పాటు దుప్పల్లి, దంతనూర్, తిర్మలా యపల్లె, శంకరమ్మ పేట,కర్వేన,కొన్నూర్,రామన్ పాడ్, నర్సింగపురం, నెల్విడి,ద్వారకనగరం తదితర గ్రామాలలోని ప్రజలు మంగళవారం నాడు బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు.మండల వైస్ ఎంపీపీ యాదమ్మ,సర్పంచులు రామ్ నారాయణ, శివశంకర్ ,శారదకృష్ణ, అనితరాంచంద్రి నాయక్, పద్మమ్మఅంజన్నకురుమూర్తి ,జగన్,కృష్ణ,కోట్ల రాములమ్మ తిరుపతయ్య, అనితశేఖర్ ఉన్నారు.

రేవల్లి : మండలం కేంద్రంలోని పలు గ్రామాలు గౌరీదేవి పల్లి, చిర్కపల్లి, చెన్నారం, గొల్లపల్లి గ్రామాలలో మంగళవారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒగ్గు కథ కళాకారులు జాను ,లల్లాయి సింగర్ మహేష్ గౌడ్ ,ఎంపీపీ సేనాపతి, జడ్పీటీసీ, భీవయ్య, చీర్కపల్లి సర్పంచ్ దొడ్ల ఇందిరా ,రాములు, ఉప సర్పంచ్ శేషయ్య మాజీ సర్పంచ్ నాగరాజు, శశికళ, జి రాములు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.



ఆత్మకూరు : మండల పరిధిలోని గుంటి పల్లి గ్రామంలో మంగళవారం పోచమ్మ పండుగను నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ యువతు లు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

గుణాత్మక విద్యా సామర్థ్యాలను పెంచాలి

• రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ
• వనపర్తి లో మూడు జిల్లాల కలెక్టర్లు అధికారులతో సమీక్ష



నవతెలంగాణ వనపర్తి విద్యార్థుల్లో గుణాత్మక విద్యా సామర్థ్యాలను పెంచేందుకు తొలిమెట్టు, ఉన్నతి, లక్ష్యా కార్యక్రమాలను మనస్ఫూర్తిగా పనిచేస్తూ అమలు చేయాలనీ రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ సూచించారు. మంగళవారం మధ్యాహ్నం వనపర్తి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రజావాణి హాల్లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని వనపర్తి, నాగర్ కర్నూల్, గద్వాల జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, డిఈఒలు, మండల విద్యాధికారులు, ఎఫ్.ఎల్.ఎన్ నోడల్ అధికారులు, క్లస్టర్ హెడ్మాస్టర్లు , సెక్టోరియల్ అధికారులు, స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ లు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో తొలిమెట్టు, ఉన్నతి, లక్ష్యా, మన ఊరు మన బడి కార్యక్రమాల అమలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి వాకటికరణ మాట్లాడుతూ 3వ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులకు కనీస విద్యా సామర్థ్యాలు పెంపొందించేందుకు తొలిమెట్టు కార్యక్రమాన్ని గత ఆగస్టులో ప్రవేశపెట్టి అమలు చేయడం ద్వారా ఈ సంవత్సరము ఉన్నత పాఠశాలలో ఆరో తరగతిలో ప్రవేశించిన విద్యార్థులు నాణ్యమైన విద్యాప్రమాణాలు కలిగి ఉన్నారని అందుకు కృషి చేసిన ఉపాధ్యాయులు అందరికీ అభినందనలు తెలిపారు. అయితే ఈ తొలిమెట్టు కార్యక్రమాన్ని మరింత విజవంతంగా అమలు చేసేందుకు, 6వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచేందుకు ఉన్నతి అనే కార్యక్రమం, 10 వ తరగతి విద్యార్థులలో లక్ష్యం మరింత బలోపేతం చేసేందుకు లక్ష్యా అనే మూడు కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. వీటిలో ఎస్.సి.అర్.టి వారు ఎంతో కష్టపడి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగపడే విధంగా నాణ్యమైన స్టడీ మెటీరియల్, వర్క్ బుక్స్, లెసన్ ప్లాన్ ఇవ్వడం జరిగిందన్నారు. వీటిని పకడ్బందీగా అమలు చేసేవిధంగా జిల్లా కలెక్టర్లు తరచుగా సమావేశాలు ఏర్పాటు చేసి సమీక్షించాలని, అదేవిధంగా పాఠశాలల సందర్శన చేసి సమీక్షించాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడం జరిగిందని దానివల్ల 3-5 తరగతి విద్యార్థులు తెలుగు చదవడం, రాయడం , గణితం లో కూడికలు , తీసివేతలు, గుణింతాలు బాగాహారాలు బాగా చేయగలుగుతున్నారు తినేశారు. క్రమం తప్పకుండా క్లస్టర్ హెడ్మాస్టర్లు, ఎం.ఈ.ఒలతో సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేయడం జరుగు తుందన్నారు. ఆంగ్లం లో మాత్రం విద్యార్థులు కాస్త ఇబ్బందులు పడుతున్నారని ఈ సంవత్సరం జిల్లాలో తొలిమెట్టు, ఉన్నతి, లక్ష్యా కార్యక్రమాలను ప్రణాళిక ప్రకారం అమలు చేసి విద్యార్థుల విద్యా ప్రమాణాలు మరింత పెంచేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. మన ఊరు మన బడి కింద జిల్లాలో చేపట్టిన 180 పాఠశాలల ఆధునీకరణ పనులు ఇప్పటికే 23 పాఠశాలలు ప్రారంభించు కోవడం జరిగిందని వచ్చే వారంలో మరో 23 పాఠశాల లు ప్రారంభించు కోవడం జరుగుతుందన్నారు. సెప్టెంబర్ చివరికల్లా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్, గద్వాల కలెక్టర్ వల్లూరు క్రాంతి, నాగర్ కర్నూల్ అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, గద్వాల అదనపు కలెక్టర్ చౌహాన్, వనపర్తి అదనపు కలెక్టర్ ఎస్. తిరుపతి రావు, ఎస్.సి.అర్.టి. డైరెక్టర్ రాధ రెడ్డి, ఎ.ఎస్.పి.డి. సమగ్ర శిక్ష అభియాన్ రమేష్, తొలిమెట్టు రాష్ట్ర నోడల్ అధికారి కృష్ణ వినాయక్, తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆత్మ గౌరవం డబుల్ బెడ్ రూమ్

• రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్



నవతెలంగాణ- వనపర్తి

పేదల ఆత్మగౌరవ ప్రతీకలు డబల్ బెడ్రూం ఇండ్లని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ అన్నారు. మంగళవారం ఉదయం వనపర్తి జిల్లాలోని ఘనపూర్ మండలంలో పలు గ్రామ పంచాయతీల్లో పర్యటించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేశారు. సోలిపూర్, రుక్కనపల్లి, డి.టి.తాండా, ఆముదం బండ తాండా, కర్నేతాండ గట్టుకడిపల్లి, ఆగారం, ఘనపూర్, కమాలుద్దీన్ పూర్ గ్రామ పంచాయతీలలో పర్యటించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ప్రారంభోత్సవం, డబుల్ బెడ్ రూమ్ సర్టిఫికేట్ ల ప్రధానం, కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం, ఆరోగ్య ఉప కేంద్రాల శంకుస్థాపన లు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా డబల్ బెడ్రూం ఇండ్ల పథకం లేదని పేద ప్రజలకు సొంతింటి కల సాకారం చేయాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్రంలో డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు. వనపర్తి నియోజకవర్గంలో 3225 ఇండ్లు మంజూరు చేసి ఇప్పటి వరకు 3 వేల ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. ఘనపురం మండలంలో ఒక్కరోజే 539 ఇండ్లను లబ్దిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పుడు అందరూ గృహప్రవేశాలు చేస్తున్నారని మిగిలిన వారికి మరో నాలుగు నెలలలో మిగిలిన గృహాలను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. దీనికి తోడు ప్రజల



డిమాండ్ మేరకు రూ.3 లక్షల సాయం అందించే గృహలక్ష్మి పథకం ప్రారంభించడం జరిగిందన్నారు. ఇందులో స్వంత స్థలం కలిగి ఉన్నఅర్హులయిన పేదలందరికీ గృహలక్ష్మి పథకం వర్తింపజేస్తాని, 3 లక్షల రూపాయలు ఉచితంగా ఇంటి నిర్మాణానికి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఖిల్లా ఘణపురం మండలం సోళీపూర్, రుక్కన్నపల్లి, డీకే తండా, ఆముదంబండ తండా, ఆగారం, కమాలుద్దీన్ పూర్, కర్నెతండాలలో 539 మంది లబ్దిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్ల సర్టిఫికెట్లు పంపిణీ చేయగా లబ్దిదారులు గృహప్రవేశం చేశారు. ఆడబిడ్డల మేనమామ కేసీఆర్ అని పెళ్లి చేస్తే రూ. లక్ష 116 కళ్యాణలక్ష్మి, శాదిముబారక్ కింద ఇవ్వడం జరుగుతుందన్నారు. గ్రామ గ్రామాన సీసీ రహదారులు వేసి మౌలిక సదుపాయాలు పెంచడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలో పల్లె ప్రగతి చేపట్టడం ద్వారా గ్రామాలన్నీ పరిశుభ్రంగా రూపు రేఖలు మారిపోయాయని అన్నారు. సోళీపూర్ గ్రామానికి ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు రావడం అభినందనీయమని తెలిపారు. గతంతో పోలిస్తే గ్రామాల్లో మౌళిక వసతులు పెద్దఎత్తున పెరిగాయని తెలిపారు. పాలకులు ఎప్పుడైనా ఏది చేస్తామో అది మాత్రమే చెప్పాలి, చేసి చూపించాలి తప్ప ప్రజలను అబద్దాలు, చేయలేని మాయమాటలు చెప్పవద్దని హితవుపలికారు. సోళీపూర్ లో యాదవ కమ్యూనిటీ హాల్, ఆముదంబండ తండాలో ఎస్టీ కమ్యూనిటీ హాల్, గట్టుకాడిపల్లిలో గ్రామ పంచాయతీ భవనం, కమాలుద్దీన్ పూర్ లో ఆరోగ్య ఉప కేంద్రం, గౌడ, శాలివాహన కమ్యూనిటీ హాల్స్, ఘణపురంలో ఆరెకటిక కమ్యూనిటీ హాల్, ఆరోగ్య ఉపకేంద్రం, సమీకృత మార్కెట్ నిర్మాణాలకు శంకుస్థాపన చేసారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు మంత్రి వెంట పాల్గొన్నారు.



బాలల హక్కులపై అవగాహన





వనపర్తి : మహిళ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని సి. వి.రామన్ జూనియర్ కళాశాలలో బాలల హక్కులు, రక్షణ చట్టాలు అంశం పైన జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఎం. రాంబాబు మాట్లాడుతూ బాల్య వివాహ నిషేధ చట్టం 2006, ఫోక్సొ చట్టం 2012, చైల్డ్ లేబర్ యాక్ట్ ల మీద అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. 18 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న బాలికలకు, మరియు 21 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న బాలురకి వివాహం చేయడం చట్టరీత్యా నేరం అని, ఇందుకుగాను రెండు సంవత్సరాల జైలు శిక్ష, ఒక లక్ష రూపాయలు జరిమానా విధిస్తారని తెలిపారు. పోక్సో చట్టం 2012 ప్రకారం బాలల పైన ఎటువంటి లైంగిక వేధింపులకు గురిచేసినా కూడా చట్టం ప్రకారము శిక్షింపబడుతారన్నారు. సేఫ్ టచ్ మరియు అన్ సేఫ్ టచ్ గురించి అమ్మాయిలకు అవగాహన కల్పించడం జరిగింది. 18 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న బాల బాలికలు ఎటువంటి ఇబ్బందులకు గురి అయిన కూడా చైల్డ్ లైన్ నెంబర్ 1098 కి కాల్ చేసి తెలుపాలని సూచించారు. అదేవిధంగా బాలల కోసం పనిచేస్తున్న బాలల సంక్షేమ సమితి ముందు హాజరు పరిచి వారికి తగు న్యాయం చేకూర్చే లాగా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ , డిసిపియు సోషల్ వర్కర్ ఎం నరేందర్, కళాశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దమందడి : పెద్దమందడి మండల పరిధిలోని మనిగిళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం చైల్డ్ హెల్ప్ లైన్, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. చైల్డ్ హెల్ప్ లైన్ కేసు వర్కర్ రవిరాజ్ మాట్లాడుతూ బాలల హక్కులు అనగా జీవించే హక్కు ,రక్షణ పొందే హక్కు , అభివృద్ధి చెందే హక్కు, భాగస్వామ్య హక్కు, బాలల చట్టాలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నరేష్ చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్ వైజర్ రాజేష్ కుమార్ చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ వేంకటేశ్వర్ గౌడ్ పాఠశాల ఇంచార్జి హెచ్ఎం విష్ణు వర్ధన్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటర్ లిస్టులో మార్పులు
చేర్పులను సరి చేయాలి : కలెక్టర్

ఊట్కూర్ : ఓటర్ లిస్టును మార్పులు చేర్పులు తీది నిర్ధారణ సరిచేయలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తహసిల్దార్కు సూచించారు మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ మండల కేంద్రమైన తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సతీష్ కి సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల గాను ఎన్నికల ఓటర్ లిస్ట్ ను సరి చేయాలని లిస్ట్ తయారు చేయాలని సూచించారు తదితర అంశాలపై ఆయన తహసిల్దార్ కు సూచించారు

వడ్డెర సంఘం మండల అధ్యక్షుడిగా రాజశేఖర్

మదనాపురం : వడ్డెర సంఘం మదనాపురం మండల కమిటీని నియోజకవర్గ అధ్యక్షులు వడ్డే కృష్ణ అధ్వర్యంలో కులస్తులందరు కలిసి మంగళవారం మండల కేంద్రంలో ఎన్నికయ్యారు. మండల అధ్యక్షుడిగా కుంచపు రాజశేఖర్, ఉపాధ్యక్షులుగా వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా పావన్న, కోశాధికారిగా పరుశరాములు, ప్రచార కార్యదర్శిగా కురు మన్న, కార్యదర్శులుగా కృష్ణయ్య, రాఘవేంద్ర, శ్రీనివాసులు,కురుమూర్తి ఎన్ని కయ్యారు.నూతనంగా ఎంపికైన కమిటీ సభ్యులను వడ్డెర కులస్తులందరు శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సంధర్భంగా నూతన మండల అధ్యక్షులు కుంచపు రాజశేఖర్ మాట్లాడారు.ఎంతో నమ్మకంతో తనను ఎన్నుకున్న వారందరికి దన్యవాదాలు తెలుపుతూ సంఘ కృషికి తోడ్పడతానన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల వడ్డెరులు, నాయకులు పాల్గొన్నారు.

మూడోసారి బరిలో ఎమ్మెల్యేగా చిట్టెం రామ్మోహన్ రెడ్డి



ఆత్మకూర్ : జిల్లాలోని మక్తల్ నియోజకవర్గం ప్రస్తుత ఎమ్మెల్యే అధికార పార్టీ భారత రాష్ట్ర సమితి నుండి రాబోయే శాసనసభ ఎన్నికలకు పార్టీ టికెట్ రామ్మోహన్ రెడ్డి మూడోసారి ఇవ్వడంతో పోటీలు దిగుతున్నారు. మొదటగా 2005లో జరిగిన ఉప ఎన్నికల్లో ఆయన తండ్రిగారైన నర్సిరెడ్డి మరణి ంచడంతో ఆయన స్థానంలో ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నుంచి నిలబడి ఎమ్మెల్యేగా గెలిపి ంచారు. 2014 తెలంగాణ సార్వత్రిక ఎన్నికలు భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎల్కో టి ఎల్లారెడ్డి పై 10, 027 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2016 లో టిఆర్ఎస్ లో చేరారు టిఆర్ఎస్ లో చేరారు. 2018 లో జరిగిన రాష్ట్ర ముందస్తు ఎన్నికలలో పోటీ చేసి స్వతంత్ర అభ్యర్థి అయిన జలంధర్ రెడ్డిపై 48,310 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అప్పటినుండి ఇప్పటివరకు ఎమ్మెల్యేగా కొన సాగుతున్నారు ఉమ్మడి జిల్లాలోని 14 నియోజక వర్గాల్లో 2007లో నియోజకవర్గం ఈ నియోజ కవర్గానికి ఐదు మండలాలు ఉన్న పునర్వ్యవస్థీకరణ ఫలితంగా అమర చింత నియోజకవర్గం రద్దయినది, నర్వ ఆత్మకూర్ అమరచింత మండలాలు ఇందులో కలుపారు. నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత నియోజకవర్గం లో రైల్వే లైన్ ఏర్పాటు ,జాతీయ రహదారి 167 అభివృద్ధి ప్రధాన కార్యక్రమాలు నిర్వహించారు. అభివృద్ధికి ఆటంకం కలిగిన కరోనా. 2022లో వచ్చిన కరోనా వలన అభివృద్ధి కార్యక్రమాలు కార్యక్రమాలలో చాలా వరకు కుంటపడిపోయాయి. అయితే వాటిని ప్రస్తుతం పూర్తి చేసే పనిలో శంకుస్థాపనలు ప్రారంభోత్స వాలలో క్షణం తీరిక లేకుండా లేకుండా గడుపు తున్నారు. ప్రస్తుతం మూడోసారి విజయం సాధిస్తే మంత్రి కావడం ఖాయం మరి ఆయన వర్గీయులు తెలుపుతున్నారు..

సోళీపూర్ ఉన్నత పాఠశాల ఆకస్మికంగా తనిఖీ



నవతెలంగాణ వనపర్తి

ఘనపురం మండలంలోని జడ్పీహెచ్.ఎస్ సోళీపూర్ ఉన్నత పాఠశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పాఠశాలల్లోకి ప్రవేశించి పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఆరో తరగతి, పదో తరగతి విద్యార్థుల తరగతి గదిలో వారితో వివిధ అంశాలపై చర్చించారు. విద్యార్థులు ఇంగ్లీషు భాష మీద ఉన్న పట్టును ప్రతి విద్యార్థిని చదివించి మరి తెలుసుకున్నారు. విద్యార్థులంతా ఇంగ్లీషు భాష పరిజ్ఞానంలో బాగా ముందుండాలని ఆయన సూచించారు. బాగా చదివిన విద్యార్థులను ఆయన ఎంతో ప్రోత్సాహం కల్పించారు. ఇంకా బాగా చదువుకొని 100% ఫలితాలు తీసుకురావాలని ఆయన కోరారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకం పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెడుతున్నారా లేదని ఈరోజు పెడుతున్న కూరలు, బియ్యం అన్ని చూసి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతిరోజు తాజా కూరగాయలతో పరిశుభ్ర వాతావరణంలో వండి విద్యార్థులకు అందించాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు కలెక్టర్ సూచించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఉపాధ్యాయులు తప్పనిసరిగా టీచింగ్ డైరీ ని నిర్వహించాలని ఆదేశించారు.సబ్జెక్టుల వారిగా విద్యార్థుల సామర్థ్యాలపై ఆరా తీశారు.ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టుల్లో ముందుండేలా కృషి చేయాలని ఆదేశించారు.సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించేలా సబ్జెక్టు ఉపాధ్యాయులు ప్రణాళిక బద్దంగా బోధనా ప్రక్రియలను అమలుపరచాలని ఆదేశించారు. గణితం ఆంగ్ల భాషలలో విద్యార్థులు పట్టు సాధించేలా బోధనా ప్రక్రియలు కొనసాగించాలన్నారు. అనంతరం క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించారు. క్రీడా ప్రాంగణంలోని మొక్కలను కలెక్టర్ పరిశీలించారు. ప్రతి మొక్క సంరక్షించబడేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మండల స్థాయి అధికారులు తదితరులు ఉన్నారు.

నిరుపేదలకు అండగా మేగారెడ్డి

నవతెలంగాణ -పెద్దమందడి



పెద్దమందడి మండల కేంద్రానికి చెందిన హరిజన్ ఆటో నరసింహ హార్ట్ సర్జరీ కి 10,000 రూపాయలు, ఎర్ర కొండన్న మూత్ర నాళాలకు సంబంధించిన సర్జరీ కోసం 10,000 రూపాయలు ఆర్థిక సహాయం హైదరాబాదులోని వివిధ ఆస్పత్రిలో బాధిత కుటుంబ సభ్యులకు మెగారెడ్డి మంగళవారం పెద్దమందడి సర్పంచ్ వెంకట స్వామి ద్వారా ఆర్థిక సహాయం అందించారు. సహాయం అందించిన తూడి మేగారెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ.వెంకటేశ్వర రెడ్డి, ఐ. ప్రవీణ్ కుమార్ రెడ్డి, వార్డు నెంబర్ .రామాంజనేయులు తదితరులు ఉన్నారు.

సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ యాదమ్మకు ఘన సన్మానం



నవతెలంగాణ- వనపర్తి

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ జీడి కానిస్టేబుల్ ఫలితాల్లో ఉద్యోగం సంపాదించిన వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన వసంతపురం యాదమ్మను మాజీ మంత్రి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ చిన్నారెడ్డి మాట్లాడుతూ వనపర్తి పట్టణం 7 వ వార్డులోని నిరుపేద కుటుంబానికి చెందిన వసంతపురం యాదమ్మ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ జీడి కానిస్టేబుల్ ఫలితాల్లో సిఐఎస్ఎఫ్ ఉద్యోగం సంపాదించడం సంతోషించేదగ్గ విషయం అన్నారు. సిఐఎస్ఎఫ్ లో ఉద్యోగం సాధించడం వనపర్తి పట్టణానికి ఎంతో గర్వకారణమన్నారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన యాదమ్మ భర్త భాస్కర్ అండతో కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో ఈ ఉద్యోగం సాధించారన్నారు. యాదమ్మ భర్త భాస్కర్ డిగ్రీ పూర్తి చేశాడని, ఆటో నడుపుతూ తన కుటుంబాన్ని పోషిస్తున్నాడన్నారు. తన భర్త కష్టాలను చూసి యాదమ్మ బీటెక్ పూర్తి చేసుకొని ఉద్యోగ అన్వేషణలో భాగంగా వివిధ భాగాలలో ప్రభుత్వ ఉద్యోగం సాధించేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో యాదమ్మకు స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నిర్వహించిన ఉద్యోగాలలో సిఐఎస్ఎఫ్ లో కానిస్టేబుల్ గా ఉద్యోగం రావడం ఆమె కష్టానికి ప్రతిఫలం అన్నారు. యాదమ్మ భర్త భాస్కర్ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. యాదమను ఏఐసిసి కోఆర్డినేటర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరు కలిసి వసంతపురం యాదమ్మ ఇంటి దగ్గరికి వెళ్లి యాదమ్మకు స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపి బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరి రాములు, మైనార్టీ జిల్లా అధ్యక్షులు సమ్మద్ మియా, కౌన్సిలర్ సుమిత్ర యాదగిరి, మాజీ కౌన్సిలర్ వనపర్తి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు గంధం కృష్ణబాబు, కాంగ్రెస్ పార్టీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, గోపాల్పేట మండలం ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఆసిఫ్ మియా రాంబాబు నాగార్జున బాలరాజు గాంధీ జి తిరుపతయ్య పాల్గొన్నారు.

మత్స్య కళాశాల ఔట్సోర్సింగ్ కార్యవర్గం ఎన్నిక

పెబ్బేరు : పెబ్బేరు పట్టణంలో ఉన్నటువంటి మత్స్య కళాశాల ఔట్సోర్సింగ్ అసోసియేషన్ కార్యవర్గం సభ్యులను మంగళవారం ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా జి. పవన్ఉపాధ్యక్షులుగా పి. సాయి రెడ్డి ప్రధాన కార్యదర్శిగా బి. సుధాకర్ కోశాధికారిగా పి. హుస్సేన్ పై కమిటీ సభ్యులను అసోసియేషన్లో ఉన్నటువంటి వారందరూ కలిసి ఇనామాసుగా ఎన్నుకున్నారు. ఇ సందర్భంగా ఎన్నికైన అధ్యక్షుడు పవన్ మాట్లాడుతూ తమపై నమ్మకం పెట్టి తమ ఎన్నుకున్నందుకు అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ ఏర్పడిన ఈ కమిటీ సభ్యులందరూ కలిసి అసోసియేషన్ కి కావాల్సిన పనులను సకాలంలో చేయుటకు తమ వంతుగా కృషి చేస్తారని తెలిపారు. కళాశాలలోని అవుట్సోర్సింగ్ ఉద్యోగస్తుల సమస్య లను మంత్రివర్యుల దృష్టికి తీసుకెళ్లి వారి సహకారంతో పరిష్కరిస్తామని తెలిపారు.

వృద్ధురాలిని జిల్లా ఆశ్రమానికి ఎస్సై మురళి అప్పగింత

మదనాపురం : మదనాపురం మండల కేంద్రంలో అనాధగా కనిపించిన వృద్ధురాలిని ఎస్సై మురళి వనపర్తి వృద్ధాశ్రమ సిబ్బందికి మంగళవారం అప్పగించారు.గత కొన్ని సంవత్సరాల నుండి బిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్న మొండి జములమ్మ 75 సంవత్సరాల వృద్ధురాలికి ఎవరూ లేకపోవడంతో రోడ్లపైన ఉండిపోతుందని ఎస్సై తెలిపారు.ఆమె బాగోగులను చూసుకోవడానికి సంబంధించిన వారు లేకపోవడంతో వనపర్తి జిల్లా కేంద్రంలోని అనాధ వృద్ధాశ్రమానికి సమాచారమిచ్చారు.వృద్ధాశ్రమ సిబ్బంది మండల కేంద్రానికి చేరుకొని స్థానిక పోలీసుల సూచనలతో జములమ్మను జిల్లా కేంద్రానికి తీసుకెళ్లినట్లు ఎస్సై మురళి సూచించారు.

'క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి'



నవతెలంగాణ-తిమ్మాజిపేట

చదువుతోపాటు క్రీడలు ఎంతో ముఖ్యమని క్రీడల వల్ల విద్యార్థులకు మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం ఎస్‌జీఎఫ్ క్రీడలను మండల ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని బాగా చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్ల వాడకం తగ్గించాలని దానివల్ల ప్రయోజనం కంటే నష్టమే ఎక్కువ కలుగుతుందన్నారు. క్రీడల వల్ల మానసిక శారీరక వికాసం కలుగుతుందని, దాంతో హుషారుగా ఉంటారన్నారు. ఉన్నత చదువుల కోసం వెళ్ళినప్పుడు గానీ ఏదైనా ఉద్యోగంలో అవకాశం వచ్చినప్పుడు గానీ క్రీడా ప్రావీణ్యతను గుర్తించి మార్కులు వస్తాయన్నారు. రైతుబంధు మండల అధ్యక్షుడు గొర్ల వెంకటస్వామి మాట్లాడుతూ తమ గ్రామంలో క్రీడలు నిర్వహించడం సంతోషకరమన్నారు. నూతన పాఠశాల అభివృద్ధికి ఎమ్మెల్యే గారితో చెప్పి నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానన్నారు. ఇప్పటికే కాంపౌండ్ వాల్‌కు నిధులు మంజూరు చేయించినట్లు ఆయన పేర్కొన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులు పోటీలలో పాల్గొనేందుకు తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు గొర్ల వెంకటస్వామి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్ గౌడ్, ఎంఈఓ శ్రీనివాసులు, పాఠశాలల హెచ్‌ఎంలు సుధాకర్, శ్రీనివాసులు, సత్యనారాయణ శెట్టి, పీఈటీలు, సర్పంచ్ బాలరాజ్, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండగ



నవతెలంగాణ-తిమ్మాజీపేట

మండల కేంద్రంలో బోనాల పండుగను మహిళలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలను సుందరంగా అలంకరించుకొని ర్యాలీగా రచ్చబండ నుంచి ఊరికి చివర్లో ఉన్న మైసమ్మ ఆలయం దగ్గరికి వెళ్లి ప్రదక్షిణలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే ఈ సంవత్సరం పంటలు బాగా పండి గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ యువకుడు పోతురాజు వేషధారణతో నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేణుగోపాల గౌడ్, ఎంపీటీసీ లీలావతి, మార్కెట్ డైరెక్టర్ కవిత, గ్రామ మహిళలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎమ్మెల్యే టికెట్ కోసం సుంకిరెడ్డి దరఖాస్తు



నవ తెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బీఫాం అందించాలని కోరుతూ నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎన్నికల కమిటీకి మంగళవారం దరఖాస్తు చేసుకున్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని, పార్టీ బీఫామ్ అందించి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పిస్తే రాబోవు ఎన్నికలలో తప్పనిసరిగా గెలుపొంది కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేందుకు మద్దతు అందిస్తానని రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు.

వరి చేనులోకి దూసుకుపోయిన సిమెంట్ లారీ



నవతెలంగాణ-క్రిష్ణా

మండల పరిధిలోని గుడేబల్లూర్ గ్రామ త్రైరోడ్ సమీపంలో జాతీయ రహదారిపై లారీ అదుపుతప్పి బోల్తాపడింది. మంగళవారం స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం యాదగిరి నుండి రాయచూర్‌కు వెళ్తున్న సిమెంట్ లోడ్ లారీ గుడేబల్లూర్ గ్రామ త్రై రోడ్ సమీపంలో జాతీయ రహదారిపై అదుపుతప్పి పక్కనే ఉన్న వరి పంట పొలంలోకి దూసుకుపోయి బోల్తా పడిపోయిందన్నారు. ఆ సమయంలో ఎదురుగా ఇతర వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని తెలిపారు. తదనంతరం క్రేన్ సహాయంతో లారీలు లేపి సిమెంట్ సంచులన్నీ వేరేలారిలోకి ఎక్కించినట్లు తెలిపారు.

బీసీ హాస్టల్ ఆకస్మిక తనిఖీ..



నవతెలంగాణ పెబ్బేరు

పెబ్బేరు పురపాలక పరిధిలోని బీసీ సంక్షేమ వసతి గృహాన్ని జిల్లా డీఆర్డీఏ పీడీ నరసింహులు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని పరిసరాలు పరిశుభ్రతపై వార్డెన్ శివయ్యపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఎంతమంది ఉన్నారని ప్రశ్నించగా 70మంది గాను 22 మంది విద్యార్థులే ఎందుకున్నారని ప్రత్యేక అధికారి ప్రశ్నించారు. బోనాల పండుగ కావడంతో విద్యార్థులు గ్రామాలకు వెళ్లారని చెప్పడంతో, ఇకముందు విద్యార్థులు అందరూ ఉండే విధంగా చూడాలని ఆదేశించారు. ప్రతిరోజు విద్యార్థులకు అమలు చేస్తున్న మెనుపై ఆరా తీశారు. ప్రస్తుతం బాత్రూమ్‌లు ఉన్నప్పటికీ అవి నిరుపయోగంగా ఉండటం బాత్రూమ్‌లకు వాటర్ సప్లై లేకపోవడం బాధాకరమన్నారు. విద్యార్థులు మరుగుదొడ్ల లేక ఆరు బయటకు పోవడం ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. వసతి గృహం పరిసరాల చుట్టూ ప్రమాదకరంగా చెట్లు చీదారం ఉన్నాయని. దీంతో విషపురుగుల ఉంటుందని తక్షణమే వాటిని తొలగించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీ చేపట్టినట్లు అధికారి నరసింహులు తెలిపారు.

అసెంబ్లీ స్థానాల జాబితాలో బీసీలకు అన్యాయం



మహబూబ్‌నగర్ డెస్క్ : బీఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీ స్థానాల జాబితాలో బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందని బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్‌కర్నూల్ జిల్లా కన్వీనర్ డి.అరవింద్ చారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఐదుశాతం ఉండే రెడ్లకు 39సీట్లు, ఒక శాతం ఉండే వెలమలకు 12సీట్లు కేటాయించారు, కానీ 50శాతం పైగా ఉన్న బీసీలకు కేవలం 23సీట్లు మాత్రమే ఇచ్చారు. కాబట్టి బీసీలు కలిసి ఐకమత్యంతో పోరాడితే ప్రధాన రాజకీయ పార్టీలు దిగివచ్చి జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయింపు చేస్తారని పేర్కొన్నారు. లేదంటే తాత్కాలిక సంక్షేమ పథకాలకే పరిమితం చేసి బీసీలను ఓటు బ్యాంకుగానే చూసి జెండాలు మోసే కార్యకర్తలుగానే చూస్తారు. అలాగే మిగిలిపోతారు చరిత్రలో బీసీలన్నారు. కాబట్టి అందరు ఐకమత్యంతో కలిసి మేమెంతో మాకు అంత వాటా అంటూ ఓట్లు మనమే సీట్లు మనవే అనే నినాదంతో ముందుకు సాగుతూ పోరాడాలని విజ్ఞప్తి చేశారు. 2018లో సామాజి క వర్గాల వారిగా టికెట్ల కేటాయింపు చూసుకుంటే 105మందితో తొలి జాబితా తీసుకుంటే రెడ్డి 34, బీసీ 21, ఎస్సీ 16, ఎస్టి 12, వెళ్ళమ 11, కమ్మ 6, ముస్లిం 2, బ్రాహ్మణ 1, వైశ్య 1, సిక్కు 1 ఈ విధంగా కేటాయించారు. ప్రస్తుతానికి ప్రకటించిన జాబితాలో కూడా బీసీలకు జనాభా దామాషా ప్రకారం టికెట్లు కేటాయించలేదన్నారు. కారణం బీసీల ఐకమత్య లోపం, వాళ్ల చూపించే ప్రలోభాల బానిసత్వం కాబట్టి వీటికి లొంగకుండా బీసీలు రాజ్యాధికారం వైపు పయనించే విధంగా ఒక్కటై ముందడుగు వేయాలని విజ్ఞప్తి చేశారు.

సమస్యల వలయంలో..

చెంచుగూడెం బాలికల ఆశ్రమ పాఠశాల

- టీచర్లు లేక విద్యార్థుల ఇబ్బందులు
- శిథిలావస్థ బాలికల ఆశ్రమ పాఠశాల
- లోపించిన పారిశుధ్యం
- పర్యవేక్షణ లేని అధికారులు

గిరిజన గ్రామాల బాల బాలికలను చదువు వైపు దృష్టి సారించేలా చేసేందుకు ప్రభుత్వాలు అధికారులు ఎంతో నిష్టతో ప్రతిష్టాత్మకంగా ప్రయత్నిస్తున్నామని చెబుతున్నప్పటికీ... వాస్తవంలో అనుకున్న స్థాయి కన్నా తక్కువగానే ఫలితాలు కనిపిస్తున్నాయని చెప్పవచ్చు. మండలంలోని నల్లమల అటవీ సమీప గిరిజన గ్రామాల్లో స్థాపించిన గిరిజన ఆశ్రమ పాఠశాలలు పరిశీలించినట్లయితే తెలుస్తుంది. గిరిజన విద్యార్థులు, ఆశ్రమ పాఠశాలలు నిర్లక్ష్యానికి గురవుతున్నారు. ఆశ్రమ పాఠశాలపై నవ తెలంగాణ కథనం.





నవతెలంగాణ-బల్మూరు

బల్మూరు మండల పరిధిలోని బాణాల, చెంచు గూడెం గ్రామాలలో గిరిజన ఆశ్రమ పాఠశాలలున్నాయి. చెంచుగూడెంలో ఉన్న ఈ గిరిజన ఆశ్రమ పాఠశాలలో బాలికలు, బాణాల ఆశ్రమ పాఠశాలలో బాలురు ఉన్నారు. చెంచుగూడెంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో సమస్యలు నెలకొని విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరం చెంచుగూడెం గిరిజన బాలికల పాఠశాల అప్‌గ్రేడ్ అయిందని పదో తరగతి క్లాసులు నిర్వహిస్తున్నప్పటికీ సంబంధిత క్లాసులకు సంబంధించిన ఉపాధ్యాయులు లేక ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థినులు వాపోయారు. ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతు లింగ స్వామి మాట్లాడుతూ త్వరలో టీచర్ పోస్టులు వాలంటీర్లుగా వచ్చే అవకాశం ఉందన్నారు. బాలికల ఆశ్రమ పాఠశాలలో తరగతి గదులు శిథిలావస్థకు చేరుతున్నాయని, వెలుతురు సరిగా ఉండదని విద్యార్థులు తెలిపారు. కొత్తగా నిర్మించిన హాస్టల్లో డార్మెంటరీ రూమ్స్ వరకే పరిమితం అయ్యాయని, పాత తరగతి గదులలో చదువులు కొనసాగిస్తున్నామన్నారు. చీకటిగా ఉన్న సమయంలో విద్యుత్తు అంతరాయం వల్ల లైట్లు కూడా వేయకపోవడంతో బోర్డుపై రాతలు కనిపించలేదన్నారు. గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో పరిసరాలలో పారిశుద్ధ్యం లోపించి ఉండడం కనిపించింది. చుట్టూ చెత్తా చెదారం గడ్డి పేరుకుపోయి నీరు నిల్వ ఉండడంతో దోమలు అనారోగ్యాలకు గురవుతున్నామని విద్యార్థినులు అంటున్నారు. ఉపాధ్యాయునిలు తమ పసి పిల్లలతో విధులకు వచ్చి తరగతి గదులలో పాపలను ఎత్తుకొని చదువులు చెబుతుండడం పట్ల పలువురు ఆశ్చర్యపోతున్నారు. ఇదేమిటని అడిగితే ప్రతిరోజు తమ పిల్లలతోనే వస్తామని పాఠాలు ఇలాగే చెప్తామని సమాధానం ఇచ్చారు. మెనూ ప్రకారం వంటలు చేయాలని మెనూ బోర్డు ఉన్నప్పటికీ మెనూపై ఏరోజు కారోజు చేసిన వంటల వివరాలను మెనూ వివరాలను బోర్డ్ పై రాయకుండా నామమాత్రంగానే ఉంచారు. మెనూలో ఏ భోజనం పెట్టాలో కూడా మెనూ బోర్డుపై రాయకపోవడం ఏమిటని ప్రశ్నించగా రాయకున్న మెనూ ప్రకారం భోజనం పెడుతున్నామని సిబ్బంది తెలిపారు. మండలంలోని మారుమూల గిరిజన చెంచుగూడెం గ్రామమైన బాలికల ఆశ్రమ పాఠశాలను పరిశీలించేందుకు విద్యాశాఖ అధికారులు గాని ఐటీడీఏ శాఖ అధికారులు గాని తరచూ ఎవరు రారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రభుత్వం స్పందించి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కనీస వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.







గడ్డి తింటూ స్కూల్ స్వీపర్ల నిరసన

- స్కూల్ స్వీపర్లకు భద్రత కల్పించాలి
- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జిల్లా పరిషత్ మండల పరిషత్ స్కూళ్లలో పనిచేస్తున్న స్వీపర్లు దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని వారికి వెంటనే ఉద్యోగ భద్రత కల్పించాలని వేతనాలు పెంచాలని తెలంగాణ స్కూలు స్వీపర్ల సంఘం ఆధ్వర్యంలో గాంధీ పార్కులో గడ్డి తింటూ వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 160మంది స్కూల్ స్వీపర్లు కేవలం 1623 అతి తక్కువ వేతనంతో 58 రోజులుగా నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడం వల్ల తీవ్రమైన అవస్థలు పడుతున్నామని బ్రతుకు భారంగా మారిందని ఇక మాకు ఆత్మహత్యలే శరణ్యమని స్కూల్ స్వీపర్లు వాపోయారు. తెలంగాణ వస్తే మా ఉద్యోగాలు పర్మినెంట్ అవుతాయని ఆశపడ్డ స్కూల్ స్వీపర్ల కునిరాశ మిగిలిందని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యా వ్యవస్థ పై కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నామని ప్రగల్బాలు చెబుతున్న స్కూల్ స్వీపర్ల విషయంలో దుర్మార్గంగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు. అంత దుర్మార్గమైన పరిస్థితుల్లో స్కూల్ స్వీపర్‌లు జీవితం కొనసాగుతున్న ప్రభుత్వ మాత్రం ఏమాత్రం పట్టించుకోవడం సిగ్గుచేటు అయినా విషయమని ఆయన అన్నారు ప్రభుత్వ మాత్రం స్వీపర్ల సమస్యల పట్ల ఏమాత్రం పట్టించుకోకుండా ఎన్నికల కోలాహలంలో మునిగిపోయిందన్నారు. స్కూలు స్వీపర్లకు మాత్రం అర్థాకలి మిగిలిందన్నారు. వారికి విజ్ఞానం అందించడంలో శ్రమ కూడా ఉంది. అటు స్వీపర్లు ఇవాళ దీనంగా జీవిస్తున్నారు. 58రోజులవుతున్న ప్రభుత్వ మాత్రం స్కూల్ స్వీపర్లతో తమకేమీ సంబంధం లేదు అన్నట్లుగా ఉందన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ స్కూల్ స్వీపర్లకు వెంటనే ఉద్యోగ భద్రత కల్పించాలని, పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని కనీస వేతనం రూ.26వేల చెల్లించాలని, చనిపోయిన ఉద్యోగి స్థానంలో వారసుల ఉద్యోగాలు కల్పించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు యాదగిరిగౌడ్, ప్రధాన కార్యదర్శి వెంకటయ్యగౌడ్, అర్జున్, మామదల్లి రామస్వామి, నారాయణగౌడ్, వెంకటయ్యగౌడ్, నారాయణ, నిరంజన్, పుల్లయ్య, జయమ్మ, అలివేలమ్మ, రామలక్ష్మమ్మ, అర్థారళి, నారాయణ, ఈశ్వరమ్మ, రామేశ్వరమ్మ పాల్గొన్నారు

బిక్షాటన చేస్తూ కాంట్రాక్టు ఏఎన్ఎంల నిరసన



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్న కాంట్రాక్టు ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయం ముందు చేస్తున్న నిరవధిక సమ్మె 8వ రోజుకు చేరుకున్న సందర్భంగా భిక్షాటన చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పసియుద్దీన్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 5వేల మంది 16 సంవత్సరాల నుంచి కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు గ్రామాల్లో పని చేస్తున్న నేటికీ పర్మనెంట్ చేయకపోవడం చాలా దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ప్రతి నెలలో అన్ని రకాల పనులు చేయిస్తూ కేసీఆర్ కిట్టు, ఆన్‌లైన్‌లో, అన్ని రకాల పనులు చేయిస్తూ, 32 రికార్డులను ఆన్‌లైన్ చేస్తూ 24గంటల పని చేస్తూ చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చర్చల పేరుతో కాలయాపన చేస్తున్నందువల్ల ప్రజలకు తీవ్రమైన ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. వర్షాకాల సీజన్ కావడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అయినా రాష్ట్ర ప్రభుత్వ ఏమాత్రం పట్టించుకోకుండా నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తుందని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ పథకం ప్రవేశపెట్టిన గ్రామస్థాయిలో అనేక ఇబ్బందులను ఓర్చుకొని రాష్ట్ర ప్రభుత్వానికి పేరు తెస్తూ కరోనా కష్టకాలంలో కూడా రెండు సంవత్సరాలు కష్టపడి ప్రాణాలకు తెగించి పనిచేసినా ప్రభుత్వం గుర్తించకుండా నోటిఫికేషన్ వేసి ఎగ్జామ్ రాయాలని నిబంధన పెట్టడం చాలా అన్యాయమన్నారుజ ఏఎస్ఎంల శ్రమను గుర్తించకుండా వారిని పర్మినెంట్ చేయకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు. గ్రామాల్లో వ్యాక్సినేషన్, ఎన్‌సీడీ, పీఎన్‌సీల విసిట్, టీబీ కేసులు, లెప్రసీ ప్రతినెల 100శాతం కావాలని పై అధికారులు ఏఎన్ఎంలపై ఒత్తిడి చేస్తున్నారన్నారు. ఇన్ని ఇబ్బందులను ఎదుర్కొని పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేయకపోవడం చాలా బాధాకరమన్నారు. తక్షణమే కాంట్రాక్టు ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పండగ, వారంతా సెలవులు ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని రకాల వైద్యసేవలు అందిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడం వల్లనే ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెరుగుతుందని, కేవలం మా యొక్క శ్రమ ఫలితము అని ఈ శ్రమకు ఫలితంగానే జాతీయ స్థాయిలో అనేక అవార్డు రావడం వల్ల ప్రభుత్వానికి గుర్తింపు వస్తుంది. కానీ మాకు మాత్రం గుర్తింపు లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సుగుణ, కృష్ణవేణి, పరిమళ, రాజేశ్వరి, కళావతి, సునీత, జలజ, జ్యోతి, అనురాధ, స్వప్న, లక్ష్మీ, నరసమ్మ, సౌమ్య, రమ, నాగలక్ష్మి, వనజ, చంద్రకళ, అరుణ, సుజాత, హైమావతి, నిర్మల, సాలేహ, మంజుల, లక్ష్మి, శిరీష, తదితరులు పాల్గొన్నారు

అవినీతి అక్రమాలకు మద్దతు పలికేందుకే సిట్టింగులకు స్థానాలు

- మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి



మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : అవినీతి అక్రమార్కులకు మద్దతుగానే ముఖ్య మంత్రి కేసీఆర్ సిట్టింగులకు రాబోయే ఎన్నికలలో టిక్కెట్లను కేటాయించారని వారు సంపాదించిన సొమ్ముతో గెలుస్తారనే ధీమా వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత నాగం జనార్ధన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ స్వయంగా ముఖ్యమంత్రి పాత్రికేయుల సమావేశంలోనే దళిత బంధు పథకంలో మా పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు మూడు లక్షల రూపాయల కమిషన్లు తీసుకున్నారని పేర్కొన్నారని, వారిపై చర్యలు తీసుకోకపోగా రాబోయే ఎన్నికలలో కూడా వారికి టికెట్లు కేటాయించడం ప్రజాస్వామ్యాన్ని ఖూని చేయడమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం వేలకోట్ల అవినీతికి పాల్పడుతూ మాఫియాను పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని దొంగలపాలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు మేల్కొని అవినీతిని తరిమికొట్టి అధికార పార్టీ అభ్యర్థులను ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాలలో పారదర్శకత లేదని, అంచనాలు లేకుండానే నిధులను మంజూరు చేయడం వల్ల వేల కోట్ల అవినీతి జరుగుతుందని ఆయన మండిపడ్డారు.

'కొత్త పీఆర్సీ ప్రకటిస్తూ ఐఆర్ వెంటనే 'ఇవ్వాలి'



నవతెలంగాణ-అచ్చంపేట రూరల్

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలో మంగళవారం రాష్ట్రోపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మామిళ్ళ సుదర్శన్ మాట్లాడుతూ పీఆర్సీ కమీటీని ప్రకటిస్తూ తక్షణమే ఐఆర్ ప్రకటించాలని కోరారు. టీచర్ల బదిలీల నోటిఫికేషన్ గత విద్యా సంవత్సరంలో వెలువడిన నేటికీ కోర్టులో ప్రభుత్వం నాన్చుడు ధోరణిని అవలంబిస్తుందని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే చిత్తశుద్ధితో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను చేపట్టుటకు చొరవ చూపాలన్నారు. సీపీఎస్‌ను వెంటనే రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. పండితులను, పీఈటీల కు పదోన్నతులను వెంటనే చేపట్టాలన్నారు. పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ ఏరియర్స్, మెడికల్ బిల్లులు, సరెండర్ బిల్లులు, జీపీఎఫ్ పార్ట్ ఫైనల్ బిల్లులు, టీఎస్‌జీఎల్ఐ తదితర అన్ని రకాల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అసోసియేట్ ప్రధాన కార్యదర్శి కొత్త శ్రీధర్ రావు మాట్లాడుతూ డీఎస్సీ-2003 వారికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని అదేవిధంగా 317 జీవో ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు తిరిగి సొంత జిల్లాలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పోకల సతీష్, మండల అధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి నందకిషోర్, జిల్లా బాధ్యులు సత్యనారాయణ, శంకరయ్య, శ్రీను, నారాయణగౌడ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు స్వాగతం



ఉప్పునుంతల : ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో అచ్చంపేట ఎమ్మెల్యే టికెట్ మూడవ సారి సాధించి ఉప్పునుంతల మండల కేంద్రానికి మంగళవారం తొలిసారిగా విచ్చేసిన శుభ సందర్భంగా ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజుకు మండల బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, యువ కులు ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో కార్యకర్తలు, అభిమానులు, నాయకులు ర్యాలీగా వచ్చి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో మండల అధ్యక్షులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తహసిల్దారుగా మురళీ మోహన్



నవతెలంగాణ-తెలకపల్లి

మండల నూతన తహసిల్దార్‌గా మురళీ మోహన్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. నల్గొండ జిల్లా నార్కెట్పల్లి తహసిల్దార్ కార్యాలయం నుండి మురళీ మోహన్ పదోన్నతి పొంది మండలంలో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టినట్లు వారు తెలిపారు. అందరి సహకారంతో సమన్వయంతో విధి నిర్వహణ చేపట్టను న్నట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు.

అరుణాచల గిరి ప్రదర్శనకు బస్సు ఏర్పాటు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్



శ్రావణ మాస పౌర్ణమి రోజున అరుణా చలగిరి ప్రదర్శన చేసుకునే భక్తుల సౌకర్యార్థం ఈనెల 29న ప్రత్యేకంగా సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేశారు. ఈ సేవలను భక్తులు సద్వినియోగం చేసుకోవాలని టీఎస్ఆర్టీసీ డీఎం దేవరాజు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. 29న రాత్రి 9గంటలకు బస్టాండ్ నుండి బస్సు బయలుదేరుతుందని మార్గమ ధ్యంలో కాణిపాకం విఘ్నేశ్వర ఆలయం, గోల్డెన్ టెంపుల్ దర్శనం. అనంతరం 30న అరుణాచలం చేరుకుంటుందని గిరి ప్రదర్శన అనంతరం 31న సాయం త్రం 4గంటలకు అక్కడి నుండి బస్సు బయలుదేరి బస్టాండ్‌కు వస్తుందని వివరించారు. ఇందుకు గాను పెద్దలకు రూ.3,210, పిల్లలకు రూ.2,110 చార్జిని నిర్ణయించామని తెలిపారు. ఈ సౌకర్యాన్ని భక్తులు వినియోగించుకోవా లని ఆయన కోరారు.

ఎంబీబీఎస్ విద్యార్థికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని రాచూర్ గ్రామానికి చెందిన ఎంబీబీఎస్ విద్యార్థి సింధుజకు ఇచ్చిన హామీలో భాగంగా వెల్దండ సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్‌కుమార్ యాదవ్ 2వ సంవత్సరం చదువులకు గాను రూ.10వేల ఆర్థిక సహాయాన్ని విద్యార్థి తండ్రికి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు యెన్నం భూపతి రెడ్డి చేతులమీదుగా మంగళవారం అందజేశారు. ఉన్నత చదువులు చదివి పేదలకు సేవా చేయాలని సంజీవ్ యాదవ్ సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జయప్రకాష్, రాచూర్ నాయకులు గున్నెల శ్రీనివాస్, జంగయ్య కుమార్ నాయక్, అలీ, రాజు యాదవ్, రమేశ్ యాదవ్, నారాయణ నాయక్, మల్లేష్ యాదవ్, రామ్ కోటి, కొండల్ ఉన్నారు.

సులేమాన్‌కు ఘనంగా నివాళి

నవతెలంగాణ-కొల్లాపూర్



మండల పరిధిలోని ఎల్లూరు గ్రామానికి చెందిన జూపల్లి క్లాస్ మెట్, ప్రియ మిత్రుడు కాసిం సాబ్ కుమారుడు కొల్లాపూర్‌లోని విద్యా విహార్ స్కూల్ వైస్ ప్రిన్సిపల్ సులేమాన్ జడ్చర్ల దగ్గర రోడ్డు ప్రమాదంలో మరణించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు హైదరాబాదు లోని నిమ్స్ ఆస్పత్రికి చేరుకొని సులేమాన్‌కు ఘనంగా నివాళ్లులు అర్పించారు. జూపల్లితో పాటు కొల్లాపూర్ మండల మాజీ జడ్పీటీసీ హనుమంత్ నాయక్, యంగంపల్లి తాండ సర్పంచ్ గోపి నాయక్, తదితరులు ఉన్నారు.


'టికెట్ల కేటాయింపులో బీసీలకు అన్యాయం'

నవతెలంగాణ -కల్వకుర్తి

రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులను ప్రకటించిన కేసీఆర్ బీసీలకు తీరని అన్యాయం చేశారని బీసీ సబ్‌ప్లాన్ సాధన కమిటీ తాలూకా అధ్యక్షులు రాజేందర్ అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటిన తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు బీసీ వ్యక్తి ముఖ్యమంత్రి కాలేకపోయాడన్నారు. సమాజంలో సగభాగానికి పైగా ఉన్న బీసీలను రాజకీయ పార్టీల నాయకులు కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలలో చైతన్యం వస్తేనే న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు.

మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తులు స్వీకరణ

నవతెలంగాణ-అచ్చంపేట



సాంఘిక సంక్షేమ అచ్చంపేట గురుకుల బాలుర కళాశాలలో ఇంటర్ బైపీసీ, ఎంపీసీ సీట్లను భర్తీ చేసేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ రాములు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ 25 సీట్లలలో ఎస్సీ 20, ఎస్టి 1, బీసీ 3, ఓసి 1, బైపీసీలో 5 సీట్లలో ఎస్సీ 2, ఎస్టి 2, మైనార్టీలకు 1 కేటాయించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. పదవ తరగతిలో జీపీఏ 7.0, ఆ పైన సాధించిన విద్యార్థులు 28వ తేదీ వరకు పట్టణంలోని కళాశాలలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు : ఎస్పీ

పెబ్బేరు : బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని స్థానిక ఎస్సై జగదీశ్వర్ రెడ్డికి జిల్లా ఎస్పీ రక్షితమూర్తి సూచించారు. మంగళవారం పెబ్బేరు పోలీస్ స్టేషన్ ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో ఎక్కడపడితే అక్కడ మద్యం సేవించే వారిపై చర్యలు తీసుకోవాలని అలాంటి వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. పట్టణంలో సీసీ కెమెరాలు పనిచేసే విధంగా చూసుకోవాలని, అలాగే నేరాలు జరగకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ లోని రికార్డులను తనిఖీ చేసి కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

చదువుతో విలువలు పెరుగుతాయి

- విద్యాశాఖ రాష్ట్ర కార్యదర్శి కరుణ వాకాటి



నారాయణపేటటౌన్ : ఉన్నత చదువులతో సమాజంలో తనకంటూ ఓ విలువ వస్తుందని ప్రతి ఒక్కరూ చదువుకుని ముందుకు సాగాలని విద్యాశాఖ రాష్ట్ర కార్యదర్శి కరుణ వాకాటి అన్నారు. మంగళవారం నారాయణపేట లోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో పిల్లల కోసం కమ్యూనిటీ మూమెంట్ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో కలెక్టర్ కోయ శ్రీహర్ష ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి మాట్లాడుతూ చదువు వల్ల బాధ్యత పెరుగుతుందన్నారు. పిల్లలు విద్యావంతులు కావాలని ప్రతి ఒక్కరూ బడికి వెళ్లేలా ప్రజాప్రతినిధులు అధికారులు కృషి చేయాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా అన్ని వసతులు కల్పించడం జరుగుతుందని అన్నారు. నాణ్యమైన మధ్యాహ్న భోజనం, రాగి జావా అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి మూడవ శనివారం తల్లిదండ్రులతో విద్యార్థుల సమావేశాలు నిర్వహించాలన్నారు. సర్పంచులు, ఎస్ఎంసి సభ్యుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి పాఠశాల నిర్వహణపై విద్యాబోధనపై చర్చించుకోవాలన్నారు. ఉపాధ్యాయులు సక్రమంగా విధి నిర్వహణ చేయాలని అన్నారు. కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో సర్పంచులు సహకరిస్తున్నందున పాఠశాలలలో అన్ని సదుపాయాలు, విద్యాబోధనకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జిల్లాలోని 150 పాఠశాలలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి పాఠశాల విజయవంతంగా నడిచేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. పాఠశాలలలో చిన్న చిన్న సమస్యలు ఉంటే సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవచ్చని, హెడ్మాస్టర్లకు కలెక్టర్ సూచించారు.ఎంపీపీ మాట్లాడుతూ విద్యా పరంగా నారాయణపేట జిల్లా రాష్ట్రంలోనే ముందు ఉంచడానికి కలెక్టర్ కృషిని అభినందించారు. ఈ సందర్భంగా కరదీపికను విడుదల చేశారు. అనంతరం ప్రతిజ్ఞ చేయిం చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రాధారెడ్డి, ఏఎస్ పీడీ రమేష్, ఆర్ జేడీ విజయలక్ష్మి, జేడీ వెంకట నరసమ్మ, సువర్ణ వినాయక్, డీ.ఈ.ఓ.రవీందర్, డీపీఓ మురళి, సీఈవో జ్యోతి, విద్యాసాగర్, శ్రీనివాస్, పద్మనళిని, పిల్లల కోసం టీం అభిజిత్, రూమిల్లా సాయి ప్రమోద్, నారాయణపేట ఎంపీపీ అమ్మ కోళ్ల శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీటీసీ అంజలి రాములు ముదిరాజ్, పిల్లల కోసం కమ్యూనిటీ మూమెంట్ ఎంఈఓలు, సర్పంచులు, ఎంపీటీసీ, ఎస్ఎంసి చైర్మన్, పంచాయతీ కార్యదర్శులు, హెచ్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఈ శిక్షణ దోహదపడుతుంది

- రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి వాకాటి అరుణ



నారాయణపేటటౌన్ : విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి వాకాటి అరుణ అన్నారు. మంగళవారం నారాయణపేట జిల్లా ధన్వాడ జిల్లా పరిషత్ హైస్కూల్ లో రెండు రోజుల శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో నారా యణ పేట లోని మొదటి శిక్షణగా పేర్కొంటూ కమ్యూనిటీ మొబైల్ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష కృషి చేశారన్నారు. అంతకుముందు గద్వాలలో అయన విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికితీసేందుకు రెండు రోజుల పాటు ఇచ్చే ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.ఉపాధ్యాయులు ప్రణాళిక ప్రకారం విద్యా బోధన చేయాలని అన్నారు. సబ్జెక్టు పరంగా సిలబస్ పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన మాథ్స్,సైన్స్ పరికరాలను ప్రదర్శనలో ఉంచారు. వాటిని వాకిటి కరుణ పరిశీలించి అభినందించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పది నెలల పాటు టీచర్లు టీం మెయింటెనెన్స్ చేయాలని, ప్రతి నెల మానిటరింగ్ చేస్తామన్నారు. జిల్లాలోని అన్ని మండలాలలో అందరూ హెచ్ ఎం లకు శిక్షణ జరుగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్,ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రాధారెడ్డి,ఏఎస్ పిడి జి.రమేష్, ఆర్జెడి విజయలక్ష్మి వెంకట నరసమ్మ, ఎస్ఎంసీ చైర్మన్, హెచ్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర విద్య కార్యదర్శి కి వినతి..

ఉపాధ్యాయ విద్యారంగా సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి వాకటి కరుణకు తపాస్ జిల్లా శాఖ అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వివిధ డిమాండ్లతో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కిషోర్ కుమార్, పేట తపాస్ నాయకులు శంకర్ నాయక్, అంబర్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీకి వినతి

ధన్వాడ : మండల కేంద్రంలోని బాలుర జెడ్పీహెచ్ఎస్‌లో జరిగే జిల్లా స్థాయి ప్రధానోపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ వాకటి కరుణని తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులు కలిసి సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నీరటి రాఘవేందర్ నాయుడు, కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు పావని, గంగమ్మ, అల్తాఫ్ హుషేన్, వెంకట్రాములు, నారాయణ, మాసన్న, ఎల్లాగౌడ్, రాజశేఖర్ గౌడ్, రాజు, నారాయణ, చారి, సలీం, శివకుమార్, శాం ప్రసాద్, మహేష్, మహిపాల్, తిరుపతి, హర్షద్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలి : ఎంపీడీఓ



ఉండవల్లి : మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలని ఎంపీడీవో రమణారావు అన్నారు. మంగళవారం మానపాడు మండలపరిధిలోని పెద్దపోతులపాడు, చిన్నపోతులపాడు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి హరితహారం మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు.. పరిశీలన చేసినట్లు ఎంపీడీవో పేర్కొన్నారు. హరితహారం కింద నాటిన మొక్కలను కాపాడాల్సిన బాధ్యత స్థానిక అధికారులపై ఉందని పేర్కొన్నారు. అనంతరం పెద్ద పోతుల పాడు పాఠశాలలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ప్రభుత్వ నిబంధనల మేరకు భోజనాలు రుచికరంగా పౌష్టికాహారంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధి ఏపీఓ లాలూనాయక్ , టెక్నికల్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు , ఫీల్డ్ అసిస్టెంట్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

డిప్యూటీ తహసీల్దార్‌గా వాసుదేవరావు

క్రిష్టా : క్రిష్ట డిప్యూటీ తహసీల్దార్‌గా వాసుదేవరావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. మక్తల్ తహసీల్దార్ కార్యాలయం నుంచి బదిలీపై వచ్చినట్లు ఆయన తెలిపారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ తహసీల్దార్ బీ సురేష్ బదిలీపై నారాయణపేటకు వెళ్లారు.

విద్యార్థిని ప్రతిభ

గట్టు : వడ్డేపల్లి మండలంలోని తిమ్మాజిపల్లి గ్రామానికి చెందిన.. వెంకట్రాములు, చంద్రమ్మ దంపతుల కుమార్తె శిరీష ..ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించిన పీజీ ఎంట్రన్స్‌లో పరీక్ష రాసింది. మంగళవారం వెలువడిన ఫలితాలలో విద్యార్థిని 41 వ ర్యాంకుసాధించడం పట్ల గ్రామస్తులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

సంక్షేమ ఫలాలు సీఎం కేసీఆర్‌తోనే సాధ్యం : ఎమ్మెల్యే



జోగులాంబ గద్వాల : సంక్షేమ ఫలాలు సీఎం కేసీఆర్‌తోనే సాధ్యం అని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇంటింటి ప్రచారంలో భాగంగా దుర్గం పల్లి ములకలపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే తనయుడు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గద్వాల మండలపరిధిలోని తుర్కోనపల్లి, ములక్కలపల్లిలో ఇంటింటి ప్రచారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయిసాకేత్‌రెడ్డి ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు అందజేస్తూ.. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలను వివరించి మరొసారి ఆశీర్వదించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి సంక్షే మం పథకాలు పార్టీలకతీతంగా నేరుగా లబ్ధిదారుడు లబ్ధి పొందే సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్ , ఎంపీపీ ప్రతాప్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు రమేష్ నాయుడు, అగ్గిరాముడు, చక్రధర్ , నీలేశ్వర్ రెడ్డి, బీచుపల్లి, రాముడు, నాయకులు, కార్యకర్తలు , యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

ఓటు హక్కును వినియోగించుకోవాలి : కలెక్టర్



జోగులాంబ గద్వాల : ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు కీలకమైనదని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, సమాజంలో వయోవృద్ధులకు సముచిత స్థానం కల్పించి గౌరవించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లా ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్లో వయోవృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, ఓటు హక్కు కలిగి ఉన్న ఓటర్లు తప్పనిసరిగా ఓటింగ్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సీనియర్ సిటిజన్లకు ఎంతో అనుభవం ఉంటుందని, వారి ద్వారా కొంతైనా నేర్చుకోవాలని అన్నారు. ఓటింగ్‌లో వారి అనుభవాన్ని ఇతరులకు నేర్పించేలా ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రజావాణిలో తరచూ పిల్లలు బాగా చూడడం లేదని దరఖాస్తులు తల్లిదండ్రుల నుంచి వస్తున్నాయని, అలా రాకుండా ఉండటానికి కుటుంబ సభ్యుల మధ్య అవగాహన కలిగి ఉండాలన్నారు. తల్లిదండ్రులను చూడని పక్షంలో వారి ఆస్తిని తిరిగి పిల్లల నుంచి ఇప్పించే హక్కు తమకు ఉందని, తల్లిదండ్రులను బాగా చూసుకోవాలన్నారు. నేటి సమాజంలో పిల్లలకు ప్రజాస్వామ్య విలువలు నేర్పించాలని వయోవృద్ధులను కోరారు. వచ్చే ఎన్నికలలో వయోవృద్ధులకు పోలింగ్ కేంద్రాలలో వీల్ చైర్స్ ఏర్పాటు చేస్తామన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు.. ఈ సారి ఎన్నికల్లో 80 సంవత్సరాల పైబడిన వారికి హెూమ్ ఓటింగ్ పద్ధతి ప్రవేశపెట్టిందని అన్నారు. వయోవృద్ధులకు పోలింగ్ ప్రక్రియ, పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక సదుపాయాలకల్పన తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరుపై ప్రయో గాత్మకంగా వివరిస్తూ, కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వీవీ.ప్యాట్ ల పనితీరుపై సందేహాలను నివృత్తి చేశారు. ప్రస్తుతం ఓటర్ జాబితా డ్రాఫ్ట్ విడుదలైనందున వయోవృద్ధుల ఓట్లు చెక్ చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో సదుపాయాలను మరింత మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై పలువురు సీనియర్ సిటిజన్‌లు తమ అభిప్రాయాలను వెల్లడించారు. రామన్‌గౌడ్, బసవరాజ్ , గోవిందమ్మ మాట్లాడారు. గోవిందమ్మ తనకు ఓటు హక్కు వచ్చిన నాటి నుంచి ప్రతి ఎన్నికల్లో ఓటు వినియోగించుకున్నానని తెలిపారు. నిజాయితీగా ఉండేవారు నిజాయితీగా ఉండే అభ్యర్థులను ఎన్నుకోవాలన్నారు. అనంతరం సీనియర్ సిటిజన్లను జిల్లా కలెక్టర్ శాలువా, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చీర్ల శ్రీనివాస్, అపుర్వ్ చౌహాన్, జెడ్పీ సీఈవో ముసాయిదా బేగం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ జాబితాను పరిశీలించాలి..

ఎన్నికలు సమీపిస్తుండటంతో 20 23 సవత్సరానికి సంబంధించి ఓటరు జాబితాను విడుదల చేయడం జరిగిందని, తహసిల్దార్లు, బూత్ లెవల్ అధికారులు అట్టి జాబితా లో మార్పులు, చేర్పులు, ఉంటే చెక్ చేసుకోవాలని కల్లెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ సమావేశం హాల్‌లో బూత్ లెవల్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ 18 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరూ కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని అన్నారు. ఓటు హక్కు నమోదు ఫారం 6, 7, 8 , ఫామ్స్ పెండింగ్ ఉన్న వాటిని ఏ రోజు కారోజు పూర్తి చేయాలన్నారు.ఫారం-6 ద్వారా నమోదు చేసిన ఓటర్ల జాబితా ఏరోజు కారోజు ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. బీఎల్వోలు వారివారి మండలాల్లో తహసీల్దార్‌ల సహకారంతో ఓటర్ల నమోదు మార్పులు చేర్పులు, డబుల్ ఓటర్లను పరిశీలించి, కొత్తా ఓటర్లు మిస్ కాకుండా పూర్తి చేయాలన్నారు. బీఎల్ ఓలు పోలింగ్ స్టేషన్లను సందర్శించి అన్ని సౌకర్యాలు ఉన్నాయా, లేదా చూసుకోవాలని అన్నారు. తహసిల్దార్లు, ఆపరేటర్లు డబల్ ఉన్న ఓటర్లను చెక్ చేసి ఫార్మ్ 6 ద్వారా నమోదు చేయాలనీ,డూప్లికేట్ ఉన్న వాటిని లిస్టు తాయారు చేయాలని ,పోలింగ్ స్టేషన్‌కు 2 కి.మి. దూరంలో, ఓటర్లకు సమీపంగా పోలింగ్ కేంద్రాలు ఉండేలా జాగ్రత్త వహించాలన్నారు. పోలింగ్ స్టేషన్లలో తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యాలు తప్పని సరిగా ఉండాలని, ర్యాంపులు ఉండేలా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు చీర్ల శ్రీనివాస్, అపూర్వ చౌహాన్ ,తహసీల్దార్‌లు , బీఎల్ఓలు , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఘన స్వాగతం

మరికల్ : ఎమ్మెల్యే ఎస్ రాజేందర్‌రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మూడోసారి టికెట్ ప్రకటించడంతో బీఆర్ఎస్ మండల నాయకులు మంగళవారం మండలకేంద్రంలోని ఇందిరాగాంధీ చౌరస్తాలో ఎమ్మెల్యేకు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ మండల నాయకులు సంపత్ కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లంబడి తిరుపతయ్య , నారాయణపేట మార్కెట్ డైరెక్టర్ మల్లేష్, మరికల్ సర్పంచ్ కే. గోవర్ధన్ ,అశోక్ కుమార్ ,జెడ్పీ వైస్ చైర్మన్ సురేఖరెడ్డి , ఎంపీపీ శ్రీకాళ రాజావర్ధన్ రెడ్డి, వైస్ ఎంపీపీ రవికుమార్, ఎంపీటీసీ సుజాత శ్రీనివాసులు , బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొండారెడ్డి, ఎంపీటీసీ సీమ గోపాల్, గుప నర్సిములు, సత్యనారాయణ రెడ్డి, రాకొండ ఉపసర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, వైన్స్ నరహరి, ఆంజనేయులు, మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు , పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



క్రైస్తవ సోదరులకు ప్రాధాన్యం : ఎమ్మెల్యే



జోగులాంబ గద్వాల : గద్వాల జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మంగళవారం క్రిస్టియన్స్ పాస్టర్స్ సంఘ కాపరి ,సంఘ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ గతంలో గత పాలకులు క్రైస్తవ సోదరులను కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా మాత్రమే ఉపయోగించుకున్నారన్నారు. క్రైస్తవ సోదరులకు పాధాన్యత ఇస్తూ క్రిస్మస్ పండగ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. పేద క్రైస్తవ సోదరులకి ప్రతి క్రిస్మస్ పండుగకు క్రిస్మస్ కానుకగా దుస్తులు అందించడంతో పాటు విందు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా గద్వాల నియోజకవర్గంలో గ్రామాలలో చర్చల దగ్గర పేద మధ్యతరగతి వారు వివాహ వేడుకలు జరుపుకోవడానికి కమ్యూనిటీ హాల్‌ను రూ.20 లక్షలతో ఏర్పాటు చేయడం జరుగుతుందని , అదేవిధంగా క్రిస్టియన్ భవనం నిర్మాణానికి కూడా త్వరలోనే స్థలం కేటాయిస్తానని తెలిపారు. అదేవిధంగా పాస్టర్స్ కు కూడా ప్రభుత్వం తరపున గౌరవ వేతనం వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. త్వరలో జరగబోయే ఎన్నికలలో మరొక్కసారి సీఎం కేసీఆర్ గారిని నన్ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, కోడిగుడ్ల సలాం, సంఘ కాపరులు, సంఘ పెద్దలు ,నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సెకండ్ ఏఎన్ఎంల దీక్ష

నారాయణపేటటౌన్ : తమను రెగ్యులరైజ్ చేయాలని సెకండ్ ఏఎన్ఎంలు జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ ఎదుట ఆగస్టు 16వ తేదీ నుంచి చేపట్టిన రిలే నిరాహార దీక్షను మంగళవారం కొనసాగించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎంలు మాట్లాడుతూ తమను రెగ్యులరైజ్ చేయడంతో పాటు తదితర న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. దాదాపు 18 సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మొండి వైఖరి నశించాలని అన్నారు. సెకండ్ ఏఎన్ఎంల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చర్చలకు రాకపోవడం సిగ్గుచేటు అని వాపోయారు. ఇలాగే ప్రభుత్వం మొండి వైఖరి విడనాడకపోతే ప్రగతి భవనాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శశికళ, రాణి, సబిత, వెంకటేశ్వరమ్మ, వరలక్ష్మి, వివిధ మండలాల సెకండ్ ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలి : జిల్లా కార్యదర్శి

జోగులాంబ గద్వాల : జోగులాంబ గద్వాల జిల్లాలో కాంట్రాక్టు



జోగులాంబ గద్వాలలో..

ఏఎన్ఎంలతో పాటు వివిధ రకాల ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు డిమాండ్ చేశారు. మంగళవారం ఏడవ రోజు ఒంటి కాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రంగన్న ,ఏఎస్ఎంల అధ్యక్షురాలు పద్మ, సీపీఐ జిల్లా నాయకులు ఆశన్న, కళాకారులూ జీవన్, ఇన్సఫ్ రాష్ట్ర నాయకులు సాధతుల్లా, ఏఐటీయూసీ ఆటో యూనియన్ నాయకులు వెంకటేష్, సురేష్,ఏఎన్ఎం జ్యోతి, సరస్వతి, మహేశ్వరీ, రాధ, హేమావతి, పుష్ప, రేణుక, అరుణదేవి,విజయలక్ష్మి, శృతి పాల్గొన్నారు.

బీసీ మహిళలకు ఎమ్మెల్యే సీటు కేటాయించపోవడం సిగ్గుచేటు

- బీసీ ఐక్య వేదిక ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు కే రాజు



మరికల్ : బీసీ మహిళలకు ఎమ్మెల్యే సీటు కేటాయించపోవడం సిగ్గుచేటని బీసీ ఐక్య వేదిక ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు కే రాజు అన్నారు. మంగళవారం బీసీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ రాబోయే ఎన్నికలలో అసెంబ్లీకి బీసీ మహిళల పట్ల ఆ పార్టీ చిత్తశుద్ధి ఏందో సమాజం అర్థం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జనాభాలో సగభాగం ఉన్న మహిళలకు ఎమ్మెల్యే సీట్లు కేటాయించకపోవడం తెలంగాణలో బీసీ మహిళకు ఎమ్మెల్యే సీటు ఇవ్వకపోవడం సిగ్గుచేటని ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని బీసీ ఐక్యవేదిక తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ఇందుకు వ్యతిరేకంగా మహిళా మండలి సభ్యులు చైతన్యవంతమై ఉద్యమించాలని సూచించారు. జనాభాలో 62 శాతం ఉన్న బీసీలకు 22 సీట్లు కేటాయించడం, ఐదు శాతంఉన్న రెడ్డిలకు 40 సీట్లు కేటాయించడం, 0.5 శాతం ఉన్న వెలమలకు 12 సీట్లు కేటాయించడం, మొత్తానికి తెలంగాణలోని బీసీలను, బీసీ మహిళలను బీఆర్ఎస్ పార్టీ విస్మరిస్తుందన్నారు. మహిళలు, బీసీలు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని బీసీ ఐక్యవేదిక డిమాండ్ చేసింది. ఢిల్లీలో మహిళల బిల్లు కోసం ధర్నా చేసిన ఎమ్మెల్సీ కవిత ప్రస్తుతం ప్రగతి భవన్ ముందు కూర్చుని తెలంగాణలోని బీసీ మహిళలకు 10 నుంచి 12 సీట్లు ఇప్పించి తన నైతికతను నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏం లింగం గౌడ్, బిసి నాయకులు తీలేర్ మాజీ ఉపసర్పంచ్ బజరప్ప, ఆంజనేయులు గౌడ్, తిరుపతయ్య గౌడ్, వెంకటన్న ,వీరేష్, రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఆకస్మికంగా పోలీస్ స్టేషన్ల తనిఖీ

నారాయణపేట టౌన్ : నారాయణపేట సర్కిల్ ఆఫీస్‌ను, సర్కిల్ పరిధిలోని దామరగిద్ద పోలీస్ స్టేషన్, పేట పోలీస్ స్టేషన్, రూరల్ పోలీస్ స్టేషన్లను డీఎస్పీ కే. సత్యనా రాయణ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌ల నిర్వహణ, పోలీసుల పనితీరు, పరిసరాలు, రికార్డులను పరిశీలించారు. శాంతి భద్రతలు, నేరాల నియం త్రణకు పోలీసులు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకొని తగిన సూచనలు చేశారు. ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని అన్నారు.శాంతి భద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతన ఇవ్వాలన్నారు. కేసుల నమోదు విషయంలో జాగ్రత్తలు పాటిస్తూ చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో రోల్ క్లారిటీ ఉండాలని, అప్పగించిన భాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తూ పోలీసు వ్యవస్థపై మరింత నమ్మకాన్ని పెంచాలన్నారు. పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు? పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. స్థానికులు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు పెట్టుకొనే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వసంత, నారాయణపేట రూరల్ ఎస్సై జయప్రసాద్, శ్రీనివాస రావు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



టెక్ టీమ్ ఆపరేటర్లు.. స్టేషన్ రైటర్లకు శిక్షణ

నారాయణపేట టౌన్ : ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు.. మంగళవారం డీసీఆర్బీ ఎస్ఐ సునీత జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ల టెక్ టీమ్ ఆపరేటర్స్, స్టేషన్ రైటర్లకు ఎస్పీ కార్యాలయంలో ఈ లెర్నింగ్ సెంటర్లో ఒక్కరోజు శిక్షణ కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సునీత మాట్లా డుతూ తెలంగాణ పోలీస్ శాఖ ఉపయోగించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై క్షుణ్ణంగా తెలుసుకుని వాటిని సమర్థవంతంగా ఉపయోగించడంలో వివిధ వర్టికల్ అధికారులకు సహకరిస్తూ అవసరమైన సందర్భాల్లో వారికి ఆప్స్ నిర్వహణ విషయంలో శిక్షణ ఇస్తూ సాంకేతికతను వాస్తవిక పరిస్థితులను అనుగుణంగా ప్రతి వర్టికల్ అధికారి తన విధులను సమర్థవంతంగా నిర్వర్తించడానికిఉపయోగపడేటట్లుగా వాడటంలో అనుసంధాన కర్తగా ఉండాలని అన్నారు.వివిధ స్థాయిలలో సాంకేతిక సమస్య లను తొలిదశలోనే గుర్తించి పరిష్కరిస్తూ స్టేషన్‌కు చెందిన నేర సమాచారాన్ని సీసీటీఎన్ఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. సావంకేతికంగా నూతన విషయాలను తెలుసుకొని ప్రభావవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని పోలీస్ స్టేషన్లోని టెక్ టీం ఆపరేటర్స్, స్టేష న్ రైటర్స్, ఐటీ కోర్ టీమ్ శ్రీనివాసులు, ఎండీ సాబేర్ పాల్గొన్నారు.

కమ్యూనిస్టులు లేని చట్ట సభలు ఊహించలేం

- సీపీఎం రాష్ట్ర నాయకులు రమణ



జోగులాంబ గద్వాల : కమ్యూనిస్టులు లేని చట్ట సభల్లో ప్రజా సమస్యలపై విస్తృత చర్చ భ్రమేనని అటువంటి చట్ట సభలు ఉహించలేమని సీపీఎం రాష్ట్ర నాయకులు రమణ అన్నారు. మంగళవారం స్థానిక కృష్ణవేణి చౌరస్తాలోని టీఎస్ జీఓ భవనంలో నిర్వహి ంచిన జిల్లా రాజకీయ శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశం, రాష్ట్రంలో బూర్జువా ,కార్పొరేట్ శక్తులు రాజకీయాల్లోకి ప్రవేశించి రాజకీయాలను కలుషితం చేశారని అన్నారు. ఈ పెట్టుబడి దారి శక్తులు రాజకీయాలలో ధన ప్రాభాల్యాన్ని పెంచి సామాన్యులు పోటీకి సహసించలేని పరిస్థితులు తీసుకొచ్చారని అన్నారు.చట్ట సభల్లో ప్రజలు దేశం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించకుండ వ్యక్తిగత విమర్శలు పెరిగి ప్రధాన అంశాలు పక్కదారి పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కమ్యూనిస్టులు ప్రజలు, దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై నికర బద్ధంగా ప్రశ్నించి చట్ట సభల్లో విస్తృత చర్చ జరిపేలా ఒత్తిడి తెస్తామని అన్నారు. ఎన్నికల్లో వచ్చే ఓట్లు సీట్ల ఆధారంగా తాము లెక్కలు వేసుకోమని,ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం ప్రజలను ఐక్యంగా ఉంచి విద్వేష రాజకీయాలకు అతీతంగా సంఘటితంగా ఉంచేందుకు పోరాడుతామన్నారు. సామాజిక, రాజకీయ, ఆర్థిక అసమా నతలు లేని సమ సమాజ నిర్మాణం కోసం కృషి చేస్తున్న కమ్యూనిస్టుల పోరా టాలకు ప్రజలు అండగా నిలవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీ(ఐ)ఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి, జిల్లా కమిటీ సభ్యులు జీ.రాజు నర్మద, ఉప్పేర్ నర్సింహా మండల కార్యదర్శులు ఆంజనేయులు, గంగన్న, సవరన్న, దేవదాసు సభ్యులు ప్రవీణ్, బద్రి, గోవింద్, కరెప్ప, బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలి : సీఐటీయూ జిల్లా కన్వీనర్

క్రిష్టా : చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న ఆశాకార్యకర్తలకు వేతనాలు పెంచాలని సీఐటీయూ జిల్లా కన్వీనర్ ఆంజనేయులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల ప్రాథమిక వైద్యాధికారికి బుధవారం జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయం ముందు ఆశ కార్యకర్తల రాష్ట్ర యూనియన్ ఆధ్వర్యంలో జరిగే ధర్నాకు అనుమతి ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా కార్యకర్తలను, రెగ్యులరైజ్ చేసి వేతనాలు పెంచాలని బుధవారం కలెక్టరేట్ ఎదుటు నిర్వహిస్తున్న ధర్నాలో ఆశా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

అంజలికి ఘన సన్మానం

నారాయణపేటటౌన్ : నారాయణపేట పట్టణంలోని బాహర్ పేట వీధికి చెందిన బొర్ర అంజలి బీఎస్ఎఫ్ ఆర్మీకి ఎంపిక కావడం పట్ల వడ్డెర సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు దత్తు, వడ్డే శ్రీనివాస్‌లు పూలమాల, శాలువాలతో ఆమెను ఘనంగా సన్మానించారు. అనంతరం మిఠాయి పంచిపెట్టారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం నాయకులు మాట్లాడుతూ నారాయణపేట జిల్లాను అందరికీ గుర్తుండి పోయేలా చేసిన అంజలిని అభినందించారు. మొట్టమొదటి సారిగా నారాయణపేట జిల్లా పట్టణంలోని బహార్‌పేట వీధికి ఎంతో గుర్తింపు తెచ్చిందని అన్నారు. దేశానికి సేవలు అందించడానికి వెళ్తుండటంతో వీధివాసుల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డే దత్తు, వడ్డే శ్రీనివాస్, బీ.రాములు తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి దరఖాస్తుల పరిశీలన పూర్తి

ఉండవల్లి : ఇల్లు లేని వారికి ఇండ్లు, స్థలాలు ఉండి కట్టుకోలేని పరిస్థితులు ఉన్న పేదలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తులను స్వీకరించింది. అట్టి దరఖాస్తులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పూర్తి చేసినట్లు మండల అభివృద్ధి అధికారి అంజిరెడ్డి తెలిపారు. మండలంలోని 13 గ్రామపంచాయతీలోనూ 1907 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. పూర్తిస్థాయిలో ఇంటింటి తిరిగి గ్రామ కార్యదర్శులు పరిశీలన చేపట్టినట్లు తెలిపారు. పరిశీలన అనంతరం నివేదిక ఉన్నత అధికారులకు పంపిస్తున్నట్లు తెలిపారు.

నెలాఖరు వరకు పోటీలు నిర్వహించాలి

నారాయణపేట టౌన్ : నారాయణపేట జిల్లాలోని అన్ని మండలాల ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీలు. 2023 - 24 సంవత్సరానికి నిర్వహించాల్సిన మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఆగష్టు నెల 31 వరకు నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు జిల్లా స్కూల్ గేమ్స్ సెకరెటరి జి. నర్సిములు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ సెప్టెంబరు1నుంచి 15వ తేది వరకు జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఎస్బీఐ ఫీల్డ్ ఆఫీసర్‌పై చర్యలు తీసుకోవాలి

నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలోని ఎస్బీఐ ఫీల్డ్ ఆఫీసర్ దురుసుగా ప్రవర్తిస్తున్నారని పలువురు రైతులు మంగళవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్షలోపు రైతులకు రుణాలను మాఫీ చేసిన విషయమై అడగడానికి వెళ్లగా ఫీల్డ్ ఆఫీసర్ సురేష్ దురుసుగా ప్రవర్తిస్తూ అసభ్య పదజాలంతో మాట్లాడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ జాబితా నోటీస్ బోర్డ్ పై పెట్టాలని అడిగినచో బూతులు మాట్లాడుతున్నారని వాపోయారు. దురుసుగా మాట్లాడుతున్న ఫీల్డ్ ఆఫీసర్ పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై దామరగిద్ద మాజీ సర్పంచ్ శరణ్ నాయక్ ఫీల్డ్ ఆఫీసర్‌ని వివరాలు అడిగితే వివరాలు తెలుపక మీకు దిక్కున చోట కంప్లైంట్ ఇవ్వండి అని అంటున్నారని పేర్కొన్నారు. ఫీల్డ్ ఆఫీసర్‌ను ఇక్కడి నుంచి బదిలీ చేయాలని పలువురు రైతులు కోరారు. లేనిచో రైతులతో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.